ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
3 వరంగల్
మంగళవారం 6 ఫిబ్రవరి 2024



నిలువెత్తు బెల్లం(బంగారం)తో వనదేవతల దర్శనానికి వస్తున్న మంత్రులు సీతక్క, ప్రభాకర్, ఆర్టీసీ ఎండీ సజ్జనార్

# 6 మహా జాతరకు వేల బస్సులు

- మేడారం జాతరకు 30 లక్షల మందిని తరలించేలా ఏర్పాట్లు
- 18 నుంచి 25 వతేదీ వరకు బస్సు సర్వీసులు
- తల్లుల సన్నిధికొచ్చే మహిళలకు ఉచిత ప్రయాణం
- రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్
- మంత్రి సీతక్క ఆర్టీసీ ఎండీ సజ్జనార్‌తో కలిసి మేడారంలో పర్యటన
- అతివల భద్రతకు వెయ్యి మంది మహిళా పోలీసులను నియమిస్తామని వెల్లడి

ములుగు/మేడారం, ఫిబ్రవరి 5 : తెలంగాణ కుంభ మేళగా భావించే గిరిజన జాతరైన మేడారం తరలొచ్చే మహిళా భక్తులకు రాష్ట్రప్రభుత్వం మహాలక్ష్మి పథకం కింద ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ అవకాశాన్ని కల్పిస్తోందని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. సోమవారం రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క, ఆర్టీసీ ఎండీ వీసీ.సజ్జనార్‌తో కలిసి మేడారం వచ్చిన ఆయన తొలుత ములుగు సమీపంలోని గట్టమ్మ తల్లి, ఇంచర్ల ఎర్రిగట్టమ్మ దేవాలయాలను దర్శించుకున్నారు. అనంతరం మేడా రం చేరుకోగా వారికి దేవాదాయ శాఖ అధికారులు ఘన స్వాగతం పలికారు. సమ్మక్క, సారలమ్మ, వనదేవతల గద్దెలను దర్శించుకున్న మంత్రులు మొక్కులు చెల్లించుకున్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ ఎత్తు బంగారం(బెల్లం) తులాభారం వేసి దేవతలకు సమర్పించారు. ఈ సందర్భంగా మేడారంలో 55 ఎకరాల్లో ఏర్పాటుచేసిన తాత్కాలిక బస్టాండు, బేస్‌క్యాంపును పరిశీలించారు. తాడ్వాయి వద్ద టికెటింగ్ పాయింట్, కామారం వద్ద ఏర్పాటుచేసిన మూడు పార్కింగ్ పాయింట్లను పరిశీలించారు. అనంతరం హరిత హోటల్‌లో అధికారులతో సమీక్షించారు.

### 30లక్షల మందిని జాతరకు తరలిస్తాం..

ఉచిత బస్సు ప్రయాణ పథకానికి అనూహ్య స్పందన వచ్చిందని, ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా 14కోట్ల50లక్షల మంది ఆడబిడ్డలు బస్సుల్లో ఉచితంగా ప్రయాణించి గమ్యస్థానాలకు చేరారని రవాణా మంత్రి పొన్నం ప్రభాకర్ వివరించారు. ఇక ఈ సారి జాతర కోసం అత్యధికంగా 6వేల బస్సులను నడిపిస్తామని, 30లక్షల మంది భక్తులను తరలించేందుకు ఆర్టీసీ తరపున ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. మేడారం మహా జాతరను విజయవంతంగా జరిపించడంలో ఆర్టీసీది కీలక బాధ్యత అని, భక్తుల చేరవేత, రద్దీ నియంత్రణ, సదుపాయాల కల్పనపై ప్రధానంగా దృష్టిసారించామన్నారు. ఈనెల 21నుంచి 24వరకు మేడారం సమ్మక్క, సారలమ్మ మహాజాతర జరుగుతుండగా 18వ తేదీ నుంచే ప్రత్యేక బస్సు సర్వీసులను ప్రారంభించి 25వతేదీ వరకు నడిపిస్తామన్నారు. మొత్తం 51ప్రాంతాల నుంచి బస్సులు మేడారం బయలుదేరుతాయని అన్నారు. ఉమ్మడి వరంగల్, ఖమ్మం, కరీంనగర్, ఆదిలాబాద్ జిల్లాలోని ప్రతీ బస్టాండు నుంచి బస్సులు మేడారం వస్తాయని, ఈసారి ప్రభుత్వం ఆర్టీసీకి రూ.2కోట్ల 25లక్షల నిధులను మంజూరు చేసిందన్నారు. జాతర సమయంలో ఉచిత ప్రయాణ సదుపాయం కల్పిస్తుండడంతో మహిళలు ఎక్కువ సంఖ్యలో తరలివచ్చే అవకాశముందన్నారు. వీరందరికీ ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఆర్టీసీ సంసిద్ధంగా ఉంటుందని వెల్లడించారు. గడిచిన వారం రోజుల్లో మేడారానికి లక్షా 10వేల మంది భక్తులు ఆర్టీసీ బస్సుల్లో వస్తే ఇందులో 70వేల మంది మహిళలే ఉన్నారని తెలిపారు. జాతర సమయంలో మేడారంలోని ఆర్టీసీ బస్టాండ్లు, టికెటింగ్ పాయింట్ల వద్ద వెయ్యిమంది మహిళా పోలీసు సిబ్బందిని నియమిస్తామని తెలిపారు. జాతర సమయంలో నార్లాపూర్ చింతల్ క్రాస్ నుంచి మేడారం గద్దెల వరకు ఉచిత సర్వీసులను నడిపిస్తా మన్నారు. క్యూలైన్‌లతోపాటు మరో 15 ఎకరాల్లో మేడారం తాత్కాలిక బస్టాండును విస్తరిస్తామని తెలిపారు. జాతర విధుల్లో పాల్గొనే సిబ్బందికి సదుపాయాలు కల్పిస్తామని చెప్పారు. ఆర్టీసీ కార్మికుల సమస్యకు జాతరకు ముందే పరిష్కారం లభిస్తుందన్నారు.



నిలువెత్తు బంగారం తూగుతున్న మంత్రి పొన్నం ప్రభాకర్, ఆర్టీసీ ఎండీ సజ్జనార్



మాట్లాడుతున్న మంత్రి పొన్నం ప్రభాకర్

ఆంధ్రజ్యోతి వన-జన జాతర February 21-24 2024

## జాతీయ పండగగా గుర్తిస్తే మరింత అభివృద్ధి

### జాతర పనులు చివరి దశలో ఉన్నాయి : మంత్రి సీతక్క

మేడారం జాతర పనులు చివరిదశకు చేరుకున్నాయని, జాతీయ రహదారి విస్తరణ, చిన్నచిన్న సీసీ రోడ్ల పనులు మినహా జాతర ఏర్పాట్లన్నీ పూర్తికావచ్చాయని మంత్రి సీతక్క అన్నారు. జాతరకు జాతీయ పండగ హోదా కల్పించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరడం జరిగిందని, ఇటీవల రాష్ట్ర పర్యటనకు వచ్చిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు వినతిపత్రం సమర్పించానన్నారు. జాతరకు జాతీయ పండగ హోదా వస్తే దేశవ్యాప్తంగా ప్రచారం జరిగి మేడారం ప్రాశస్త్యం అందరికీ తెలుస్తుందని, అభివృద్ధికి కేంద్ర నిధులు వస్తాయని చెప్పారు. కులమతాలు, జాతి వివక్షత లేకుండా అందరినీ కరుణించే చల్లని తల్లులు సమ్మక్క, సారలమ్మలని, తరతమ బేధం లేకుండా అందరూ ప్రకృతి దేవతలను దర్శించుకోవాలని కోరారు. రూ.105కోట్లతో భక్తులకు అన్ని సదుపా యాలు కల్పిస్తున్నామని చెప్పారు. తాగునీరు, శానిటేషన్, భద్రత, ట్రాఫిక్ ప్రధానాంశాలుగా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. సమ్మక్క గద్దెపైకి వచ్చే రోజున 2014లో తెలంగాణరాష్ట్ర ఏర్పాటు బిల్లు పార్లమెంట్‌లో ప్రవేశపెట్టబడిందని గుర్తు చేశారు. మహాజాతర జరిగే తేదీలపై సందేహంతో ఇప్పుడే జాతర జరుగుతోందని భావించి పక్కరాష్ట్రాలకు చెందిన భక్తులు తరలివస్తున్నారని సీతక్క తెలిపారు. జాతర తేదీలపై విస్తృత ప్రచారం కల్పించాల్సి ఉందన్నారు. జాతర సమయంలో మహిళలకు ఉచిత ప్రయాణ సదుపాయం కల్పించి నందుకు సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్, ఎండీ సజ్జనార్‌లకు సీతక్క కృతజ్ఞతలు తెలిపారు.



### రేపు గుడిమెలిగె పండుగ

మేడారం, ఫిబ్రవరి 5: మేడారం మహాజాతరకు అంకురార్పణగా బుధవారం వనదేవతలకు గుడిమెలిగె పండుగను నిర్వహించనున్నారు. ఇందుకోసం పూజారులు ఏర్పాట్లు చేస్తున్నారు. పూజారులు బుధవారం వేకువజామున లేచి ఇంటిల్లి పాది అటవీ ప్రాంతాలకు వెళ్లి గుట్టగడ్డిని, పుట్ట మట్టిని తీసుకొని వస్తారు. చెప్పులు లేకుండా, ఉపవాసాలు చేసి తల్లుల గర్భగుడులను శుభ్రంచేస్తారు. అనంతరం డోలి వాయిద్యాల మధ్య గుడిమెలుగు పండుగను కొనసాగిస్తారు. ఈ వేడుకలో పూజారులు వారి కుటుంబసభ్యులతో పాటు గ్రామస్థులు, దేవాదాయ శాఖ అధికారులు పాల్గొననున్నారు.



### వన దేవతలకు ముందస్తు మొక్కులు..

- మేడారానికి భారీగా తరలొస్తున్న భక్తులు
- సుమారు 50వేల మంది రాక

4

### భక్తుల సేవలో 15వేలమంది ఉద్యోగులు : ఆర్టీసీ ఎండీ సజ్జనార్



ఆర్టీసీ సంస్థలోని 15వేల మంది వివిధ స్థాయిల అధికారులు, సిబ్బంది జాతరకొచ్చే భక్తులకు సేవలందిస్తారని, తమ సంస్థ తరపున జాతరను విజయవంతంగా జరిపిస్తామని ఆ సంస్థ ఎండీ వీసీ.సజ్జనార్ తెలిపారు. మేడారం జాతరను ప్రతిష్టాత్మకంగా తీసుకున్నామని, భక్తులకు ఇబ్బంది కలగకుండా చూసుకుంటామన్నారు. 2020 జాతర సమయంలో కొవిడ్ తీవ్రత కారణంగా 11లక్షల మంది మాత్రమే బస్సులలో వచ్చారని, 2022లో 22లక్షల మంది ప్రయాణించారని తెలిపారు. అప్పుడు 3,382బస్సులను నడిపించా మన్నారు. ఈ సారి అత్యధికంగా 6వేల బస్సులను నడిపిస్తున్నావని 16వ తేదీన మేడారంలోని బేస్ క్యాంపును ప్రారంభిస్తామని వెల్లడించారు. 40 ఎకరాల్లో మేడారంలో ఏర్పాటుచేసిన తాత్కాలిక బస్టాండును 55ఎకరాలకు విస్తరిస్తామన్నారు.

క్యూలైన్‌లలో ఉచితంగా తాగునీరు సరఫరా చేస్తామని తెలిపారు. వినోదం కోసం భారీ ఎల్ఈడీ స్క్రీన్‌లను ఏర్పాటు చేస్తామని తెలిపారు. మేడారం, పస్రా, గట్టమ్మ పాయింట్ల వద్ద ప్రత్యేక మెకానిక్ శిబిరాలు ఏర్పాటు చేస్తామన్నారు. అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేందుకు క్రేన్లు, ట్రాక్టర్‌లను అందుబాటులో ఉంచుకుం టామన్నారు. సిబ్బంది కోసం తాత్కాలిక విశ్రాంతి గదులను ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమాల్లో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, అదనపు కలెక్టర్ శ్రీజ, ఎస్పీ శబరీష్, ఐటీడీఏ పీవో అంకిత్, ఆర్టీసీ సీవోవో రవీందర్, ఈడీలు మునిశేఖర్, కృష్ణకాంత్, రఘునాథరావు, సీటీఎం జీవన ప్రసాద్, సీపీఎం ఉషాదేవి, వరంగల్, నల్గొండ, కరీంనగర్, ఖమ్మం, ఆదిలాబాద్, రంగారెడ్డి ఆర్ఎంలు, డీఎంలు పాల్గొన్నారు.

## నెగ్గేనా? వీగేనా?




- రేపే వర్ధన్నపేట మునిసిపాలిటీలో అవిశ్వాస బలపరీక్ష
- సమానంగా మారిన బలాబలాలు
- చివరి క్షణంలో ఎవరెటు వెళ్తారో తెలియని ఉత్కంఠ
- రసకందాయంగా వర్ధన్నపేట రాజకీయం

వర్ధన్నపేట, ఫిబ్రవరి 5: వర్ధన్నపేట మునిసిపాలిటీలో రాజకీయాలు రోజురోజుకూ కొత్త మలుపులు తిరుగుతుండడంతో ప్రజల్లో ఉత్కంఠ నెలకొంది. 7న చైర్‌పర్సన్, వైస్‌చైర్మన్‌లపై అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టనున్నారు. సమావేశం వీగేనా? నెగ్గేనా? అనే చర్చ సాగుతోంది. మొత్తం 12మంది కౌన్సిల్ సభ్యులు ఉండగా అవిశ్వాసానికి 2/3 మెజారిటీ ఉండాలి. అయితే 12 మందిలో అవిశ్వాసానికి అనుకూలంగా 9 మంది గతనెల 11న కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. ఆ రోజు ఉన్న 9 మందిలో ముగ్గురు కౌన్సిలర్లు అవిశ్వాసానికి వ్యతిరేక వర్గంలో చేరడంతో రసకందాయంగా మారింది. అవిశ్వాసానికి వ్యతిరేకంగా చైర్‌పర్సన్, వైస్ చైర్మన్, మరో నలుగురు కౌన్సిలర్లతో క్యాంపు నిర్వహిస్తున్నారు. అవిశ్వాసానికి అనుకూలంగా సంతకాలు చేసి చైర్‌ప ర్సన్ ప్రలోభాలకు లొంగి ఇద్దరు కౌన్సిలర్లు అవిశ్వాసా నికి వ్యతిరేక క్యాంపులో చేరినట్లు ప్రచారం సాగుతోంది. ఎవరికి వారు క్యాంపులు నిర్వహిస్తుండగా, చైర్‌పర్సన్ క్యాంపులో ఆరుగురు కౌన్సిలర్లు, వ్యతిరేక వర్గంలో ఆరుగురు కౌన్సిలర్లు సమానంగా ఉండడంతో ఆసక్తిగా మారింది.

### క్యాంపులోకి కౌన్సిలర్లు

వర్ధన్నపేట మునిసిపాలిటీలో 12మంది కౌన్సిలర్లు ఉన్నారు. వీరిలో 8 మంది బీఆర్ఎస్, ఇద్దరు కాంగ్రెస్, ఒకరు బీజేపీ, ఒకరు బీఆర్ఎస్ రెబల్‌గా విజయం సాధించారు. 6వ వార్డు కౌన్సిలర్ అంగోత్ అరుణ 2019లో చైర్‌పర్సన్‌గా బాధ్యతలు చేపట్టారు. బీఆర్ఎస్ నుంచి ఎన్నికల్లో టికెట్ లభించక రెబల్‌గా బరిలో నిలిచి గెలిచిన బానోత్ అనిత పోస్టల్ బ్యాలెట్‌తో విజయం సాధించిన అనంతరం బీఆర్ఎస్‌లో ఎమ్మెల్యే అరూరి రమేష్ సమక్షంలో చేరారు. అయితే నాలుగేళ్లుగా గుంభనంగా ఉన్న రాజకీయాలు ఒక్కసారిగా వేడెక్కాయి. అవిశ్వాస తీర్మానానికి అవకాశం ఉండడంతో అసంతృప్తితో ఉన్న కౌన్సిలర్లు అసమ్మతి రాగం ఆలపించి మునిసిపాలిటీలో రూ.6కోట్ల అవినీతి జరిగిందని, ఏకపక్ష నిర్ణయాలతో పురపాలిక ప్రతిష్టను ప్రస్తుత చైర్‌పర్సన్ అంగోత్ అరుణ దిగజార్చారని అవిశ్వాస తీర్మానానికి కలెక్టర్‌కు గతనెల 11న నోటీసు ఇచ్చారు. దీంతో అధికారులు నిబంధనల మేరకు 7న బలపరీక్షకు ముహూర్తం ఖరారు చేశారు. దీంతో చైర్‌పర్సన్ పదవిని ఆశిస్తున్న ఓ కౌన్సిలర్ భర్త అసంతృప్తితో రగిలిపోతున్న కౌన్సిల్ సభ్యులను ఏకతాటిపైకి తీసుకువచ్చేందుకు శతవిధాలా ప్రయత్నించి ఆర్థిక ప్రలోభాల ఆశ చూపి ఒప్పందం కుదుర్చుకున్నారు. ఒప్పందంలో 8మంది కౌన్సిలర్లు ఒకేమాట, ఒకేబాటగా సాగాలని నిర్ణయించుకుని ఏ కౌన్సిలర్ అయినా ధిక్కరించినట్లయితే అవిశ్వాస తీర్మానానికి అయ్యే ఖర్చు అంతా వారే భరించాలని నిర్ణయించుకున్నారు. ఫిబ్రవరి 1 నుంచి కౌన్సిలర్లు క్యాంపునకు వెళ్దామని కౌన్సిలర్లు మొరపెట్టుకున్నా చైర్‌పర్సన్ పదవి ఆశిస్తున్న ఆమె భర్త పట్టించుకోక నిర్లక్ష్యం వహించడంతో ఇద్దరు కౌన్సిలర్లు అవిశ్వాసానికి వ్యతిరేక గ్రూపులో చేరి క్యాంపునకు తరలివెళ్లడం చర్చనీయాంశమైంది.

### ఒప్పందం ధిక్కరించినందుకే....

అవిశ్వాసానికి అనుకూలంగా వ్యవహరించిన 8మందిలో ఇద్దరు కౌన్సిలర్లు అవిశ్వాసానికి వ్యతిరేకంగా ఏర్పాటు చేసిన క్యాంపులో చేరడంతో రాజకీయం రసవత్తరంగా మారింది. వారు మాట్లాడుకున్న ప్రకారం తిరుగుబాటు నేతపై బీఆర్ఎస్ ప్రతినిధులు ఒత్తిడి తీసుకురావడంతోపాటు ఇప్పటి వరకు పెట్టిన ఖర్చును తిరిగి అతనికి ఇచ్చేలా మాట్లాడడంతో పెట్టిన ఖర్చు తనకు వస్తేచాలని ఏకంగా బీఆర్ఎస్ పార్టీకి చెందిన ఓ ప్రజాప్రతినిధి మాట్లాడారు. ఈ విషయం తెలిసిన కౌన్సిలర్లు తిరుగుబాటు నేత మాట తప్పాడని, ప్రజల్లో తమను దెబ్బతీశాడనే అక్కసుతో అవిశ్వాసానికి వ్యతిరేకంగా ఉన్న క్యాంపులో చేరారు. తాము ఒప్పందం తప్పలేదని వారే ఒప్పందాన్ని ధిక్కరించంతో తాము క్యాంపునకు వెళ్లామని ఓ కౌన్సిలర్ భర్త తెలిపాడు.

### ఓ కౌన్సిలర్ ఇంటి ఎదుట ఆందోళన

అవిశ్వాసానికి అనుకూలంగా సంతకం చేసి, ఒప్పందంలో కుదుర్చుకున్న డబ్బులు తీసుకుని ఇప్పుడు వ్యతిరేక క్యాంపులో చేరడంతో సదరు కౌన్సిలర్ ఇంటి ముందు చైర్‌పర్సన్ పదవీని ఆశిస్తున్న వారితో పాటు మరికొందరు గొడవకు దిగారు. మధ్యవర్తులు జోక్యం చేసుకుని ఆ కౌన్సిలర్‌ను రప్పిస్తామని హామీ ఇవ్వడంతో వివాదం సద్దుమణిగినా మంగళవారం ఉదయం వరకు రానట్లయితే వారి ఇంటి ముందు ప్రజలతో కలిసి ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

### కాంగ్రెస్ కౌన్సిలర్లు చెరోవైపు

వర్ధన్నపేట మునిసిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ నుంచి ఇద్దరు కౌన్సిలర్లు ఉండగా, వారిలో అవిశ్వాసానికి వ్యతిరేకంగా ఒకరు, అనుకూలంగా ఒకరు ఉన్నారు. దీంతో కాంగ్రెస్ పార్టీ నాయకులు రెండు వర్గాలుగా చీలిపోయారు. ఆ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు ఏ వర్గానికి కొమ్ముకాస్తున్నారో తెలియని దుస్థితి నెలకొంది.

### బీఆర్ఎస్‌లో సైతం..

బీఆర్ఎస్ పార్టీ మునిసిపాలిటీ అధికారం కైవసం చేసుకున్న నాటి నుంచి అవినీతి అక్రమాలు జరిగాయని పలు ఆరోపణలు వచ్చినా, ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో వారిపై సైతం ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మునిసిపాలిటీలో 9 మంది కౌన్సిలర్లు ఉండగా ఆరు గురు ఒక వైపు, ముగ్గురు మరో వైపు ఉన్నారు. అవిశ్వాసం విషయంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధుల మధ్య కూడా వర్గ విభేదాలు కారణమని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.



ఈవీఎంల వివరాలను ఇంజనీర్లతో కలిసి పరిశీలిస్తున్న కలెక్టర్ ప్రావీణ్య

## ఈవీఎంల తనిఖీ షురూ..

- 14 వరకు వీవీప్యాట్, ఈవీఎంల పరిశీలన
- స్ట్రాంగ్ రూంల వద్ద కట్టుదిట్టమైన చర్యలు: కలెక్టర్

వరంగల్ కలెక్టరేట్, ఫిబ్రవరి 5: వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో వినియోగించనున్న ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలకు సంబంధించి ఫస్ట్ లెవల్ చెక్కిగ్ నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ పి.ప్రావీణ్య తెలిపారు. సోమవారం వరంగల్ ఏనుమాముల మార్కెట్ యార్డులో భద్రపర్చిన వరంగల్ తూర్పు, నర్సంపేట, వర్ధన్నపేట నియోజక వర్గాల ఈవీఎంలను గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థుల సమక్షంలో తెరవడం జరిగిందన్నారు. భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఈనెల5 నుంచి 14 వరకు ఈవీఎం, వీవీ ప్యాడ్‌లను రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో మొదటి దశ తనిఖీ నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ ప్రక్రియను సీసీ కెమెరాలతో రికార్డు చేస్తున్నట్లు అలాగే ఎన్నికల కమిషన్ కూడా ఈ ప్రక్రియను లైవ్ వెబ్ క్యాస్టింగ్ ద్వారా చూసేలా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. జిల్లా రెవెన్యూ అధికారి నోడల్ ఆఫీసర్‌గా ఆయన పర్యవేక్షణలో ఎఫ్ఎల్‌సీ నిర్వహణ జరుగుతోందన్నారు. ఈవీఎంలలో సాంకేతిక లోపాలను నిపుణులు పరిశీలిస్తారని గోదాంల వద్ద ఈ నిర్వహణ సందర్భంగా ఉదయం 8 గంటల నుంచి రాత్రి 8గంటల వరకు కొనసాగుతుందని ఈ పరిసర ప్రాంగణాలకు ఎవరు రాకుండా పటిష్టమైన భద్రత ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.

ఎవరైనా వచ్చినచో పూర్తిగా తనిఖీ చేసిన తర్వాత గుర్తింపు కార్డులను పరిశీలించిన అనంతరం ప్రాంగణంలోకి అనుమతించడం జరుగుతుందని కలెక్టర్ స్పష్టం చేశారు. మొబైల్ ఫోన్ ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలను అనుమతించేది లేదన్నారు. కార్యక్రమంలో పాల్గొనే సిబ్బందికి భోజన ఇతర సౌకర్యాలను పూర్తి స్థాయిలో అందుబాటులో ఉంచాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జ్ డీఆర్‌వో వాసుచంద్ర, ఏసీపీ సతీష్‌బాబు, ఎన్నికల పర్యవేక్షకులు విశ్వనారాయణ, కాంగ్రెస్ నుంచి మీసాల ప్రకాష్, ఈవీవీ శ్రీనివాసరావు, టీడీపీ నుంచి శ్యామ్, బీఎస్పీ నుంచి అనిల్‌కుమార్, రజినీకాంత్, ఫైజుల్లా, పరంజ్యోతితో పాటు తహసీల్దార్లు, ఈసీఐఎల్‌కు చెందిన ఇంజనీర్లు, రెవెన్యూసిబ్బంది పాల్గొన్నారు.

### అధికారులు జవాబుదారి తనంతో పనిచేయాలి

గ్రామ పంచాయతీలకు నియమితులైన ప్రత్యేక అధికారులు జవాబుదారితనంతో పనిచేయాలని కలెక్టర్ పి.ప్రావీణ్య సూచించారు. సోమవారం జిల్లా ప్రజాపరిషత్ కార్యాలయంలో ప్రత్యేక అధికారులకు పంచాయతీ పాలనపై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రతీ రోజు ఒక గ్రామాన్ని పరిశీలించాలని, ప్రతీ ఒక్క అధికారికి మూడు గ్రామ పంచాయతీలు పరిశీలించే బాధ్యత ఉందన్నారు. వేసవిలో తాగునీటికి ఇబ్బంది కాకుండా మిషన్ భగీరథ నీటితోపాటు తాగునీరు సరఫరా చేయాలని, ఉపాధి హామీ పథకం కింద మంజూరైన పనులను వెంటనే ప్రారంభించాలన్నారు. రాబోయే వేసవిని దృష్టిలో పెట్టుకొని మొక్కలకు నీటి సౌకర్యం కోసం ప్రత్యేక ట్యాంకర్లను ఈ నెల7 నుంచి 17 వరకు ప్రత్యేక కార్యక్రమాల నిర్వహణపై ప్రభుత్వం సర్క్యులర్ రిలీజ్ చేసిందని అన్నారు. కార్యక్రమంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, డీఆర్‌డీఏ పీడీ సంపత్‌రావు, జిల్లా పంచాయతీ శాఖ అధికారి కల్పన, మిషన్ భగీరథ ఎస్ఈ రాములు, సంబంధిత ప్రత్యేక అధికారులు పాల్గొన్నారు.

## కేసీఆర్ నాయకత్వంలోనే పనిచేస్తా

- బీఆర్ఎస్‌ను వీడేది లేదు
- వరంగల్ జిల్లా అధ్యక్షుడు అరూరి రమేశ్



సమావేశంలో మాట్లాడుతున్న అరూరి రమేష్

హనుమకొండ టౌన్, ఫిబ్రవరి 5 : తాను బీఆర్ఎస్‌ను వీడేది లేదని, పార్టీ మారు తున్నట్లు జరుగుతున్న ప్రచారంలో వాస్తవం లేదని, కేసీఆర్ నాయకత్వంలోనే పనిచేస్తానని బీఆర్ఎస్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు, వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే అరూరి రమేశ్ స్పష్టం చేశారు. సోమవారం హనుమకొండలోని తన కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. తనంటే గిట్టని వారు తప్పు డు ప్రచారం చేస్తున్నారని, కేసీఆర్ వెంటే ఉండి కేడర్‌ను కాపాడుకుంటానని, వచ్చే ఎంపీ ఎన్నికల్లో పార్టీ ప్రకటిం చిన అభ్యర్థి గెలుపునకు పనిచేస్తామన్నారు. తమ కేడర్‌పై అధికార పక్ష నేతలు కక్షపూరితంగా వ్యవహరిస్తున్నారని, బీఆర్ఎస్ కేడర్‌ను ఇబ్బందులకు గురి చేస్తున్నారని పేర్కొన్నారు. కేసీఆర్ నాయకత్వంలో భారీగా నిధులు తెచ్చి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశామని, తమ హయాంలో ప్రారంభమైన పనులను, టెండర్లు జరిగిన పనులు నిలిపివేయడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. ఆ పనులతో పాటు దళితబంధు, బీసీ బంధులను కొనసాగించాలన్నారు. అధికారం కోసం కాంగ్రెస్ ఇచ్చిన హామీలను నెరవేర్చాలని, లేదంటే వందరోజుల తర్వాత ప్రజల పక్షాన నిలిచి పోరాడుతామన్నారు. పట్టభద్రులు ఓటు హక్కును నమోదు చేసుకోవాలని, అవగాహన లేకపోవడంతో గతం కంటే తక్కువ మంది నమోదు చేసుకున్నారని, మంగళవారంతో ముగిసే గడువును పొడి గించాలని కోరారు. శాసనమండలిలో ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థిని గెలిపించాలని ఈ సందర్భంగా ఆరూరి పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో నేతలు భిక్షపతి, స్వామిరాయుడు, అప్పారావు, ఇండ్ల నాగేశ్వరరావు, వనంరెడ్డి, బండ రత్నాకర్‌రెడ్డి, రజనీకుమార్, శంకర్‌రెడ్డి, శ్రీధర్, అటికరం రవీందర్, వీసం సురేందర్‌రెడ్డి, సాయికుమార్, తదితరులు పాల్గొన్నారు.

## విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు

- మార్కెటింగ్‌శాఖ డైరెక్టర్ లక్ష్మీబాయి



సమీక్షా సమావేశం నిర్వహిస్తున్న లక్ష్మీబాయి

వరంగల్‌టౌన్, ఫిబ్రవరి 5: విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని మార్కెటింగ్‌శాఖ డైరెక్టర్ లక్ష్మీబాయి అధికారులను హెచ్చరించారు. సోమవారం ఏనుమాముల వ్యవసాయ మార్కెట్లో లక్ష్మీబాయి మార్కెటింగ్‌శాఖ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పత్తి, మిర్చి, కూరగాయల మార్కెట్, లైసెన్సులు, వార్షిక టార్గెట్, మార్కెట్లో క్లీనింగ్, మౌలిక సదుపాయాల కల్పన, అభివృద్ధి పనులు, మిర్చి ధరలు, రైతుల ఆందోళనలపై సుదీర్ఘంగా చర్చించారు. మార్కెట్లో రైతులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని, అన్ని యార్డులలో రోజు వారి క్లీనింగ్ పనులు జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అభివృద్ధి పనులను త్వరిత గతిన పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. సమావేశంలో అడిషనల్ డైరెక్టర్లు లక్ష్మణ్, రవికుమార్, జాయింట్ డైరెక్టర్లు మల్లేశం, శ్రీనివాస్, డిప్యూటీ డెరెక్టర్ అజ్మీర రాజు, డీఎంవో ప్రసాదరావు, మార్కెట్ కార్యదర్శి సంగయ్య, గ్రేడ్ 2 కార్యదర్శులు బియాబానీ, రాము, ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.


వనదేవతలకు మొక్కులు చెల్లించుకుంటున్న భక్తులు


జంపన్నవాగులోని పుణ్యస్నానాలు చేస్తున్న భక్తులు


మేడారం పరిసరాల్లో విడిది ఏర్పాటు చేసుకుంటున్న భక్తులు

# తల్లులకు ముందస్తు మొక్కులు..

**మేడారానికి భారీగా తరలొస్తున్న భక్తులు**

మేడారం, ఫిబ్రవరి 5 : వనదేవతలకు భక్తులు ముందస్తు మొక్కులు చెల్లించుకుంటున్నారు. తెలంగాణ కుంభమేళగా భావించే సమ్మక్కసారలమ్మ జాతరకు సమయం సమీపిస్తున్న నేపథ్యంలో రాష్ట్రంలోని పలుజిల్లాల నుంచి భారీగా జనం తరలొస్తున్నారు. ఈ క్రమంలో సోమవారం సుమారు 50వేల మంది భక్తులు వనదేవతల గద్దెలను సందర్శించారు. జంపన్నవాగులో పుణ్యస్నాలు ఆచరించి తలనీలాలు సమర్పించుకున్నారు. అనంతరం గద్దెల ప్రాంగణంలో పూలు, పండ్లు, పసుపు కుంకుమ, కొబ్బరికాయలు, నిలువెత్తు బంగారం(బెల్లం) సమర్పించారు. యాట మొక్కులతో తల్లుల గద్దెలు దద్దరిల్లేలా సమ్మక్క-సారలమ్మలకు జేజేలు పలికారు. ఇక రోజురోజుకు అమ్మవార్ల దర్శనానికి వచ్చే భక్తుల సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పటిష్ఠ ఏర్పాట్లు చేస్తున్నామని దేవాదాయశాఖ అధికారులు తెలిపారు.

## రేపు, ఎల్లుండి రాష్ట్ర స్థాయి రెజ్లింగ్ పోటీలు

హనుమకొండ స్పోర్ట్స్, ఫిబ్రవరి 5 : తెలంగాణ అమెచ్యూర్ రెజ్లింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధ, గురువారాల్లో హనుమకొండ జేఎన్ ఇండోర్ స్టేడియంలో రాష్ట్ర స్థాయి రెజ్లింగ్ చాంపియన్‌షిప్ పోటీలను నిర్వహించనున్నట్లు అధ్యక్ష, కార్యదర్శులు హఫీజ్‌ఖాన్, కరీంలు ఒక ప్రకటనలో తెలిపారు. అండర్-15, 20 బాల బాలకల విభాగాల్లో పోటీలను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇక్కడ రాష్ట్ర స్థాయిలో నిర్వహించనున్న పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన క్రీడాకారులను ఈ నెల 11 నుంచి 17 వరకు మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని గ్వాలియర్‌లో నిర్వహించనున్న జాతీయ స్థాయి రెజ్లింగ్ పోటీలకు ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. ఆసక్తి, అర్హత కలిగిన క్రీడాకారులు ఈ నెల 7న ఉదయం 8 గంటలకు జేఎన్ ఇండోర్ స్టేడియంలో రిపోర్టు చేయాలని వారు సూచించారు. వివరాలకు సెల్ 81066 23230 నెంబర్‌లో సంప్రదించాలని కోరారు.


## క్రీడలు స్నేహభావాన్ని పెంపొందిస్తాయి

సుబేదారి, ఫిబ్రవరి 5: క్రీడలు విద్యార్థుల మధ్య స్నేహభావాన్ని పెంపొందిస్తాయని ఎల్బీ కళాశాల ప్రిన్సిపాల్ అరుణ డీహెచ్‌రావు అన్నారు. ఎల్బీ కళాశాల వార్షిక క్రీడా దినోత్సవం, కళాశాల గోల్డెన్ జూబ్లీ సెలబ్రేషన్స్‌ను పురస్కరించుకుని సోమవారం కళాశాలలో క్రీడా పోటీలు నిర్వహించారు. క్రికెట్ ఆడి ఈ క్రీడలను ప్రిన్సిపాల్ ప్రారంభించారు. అనంతరం ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థులకు వివిధ డిపార్ట్‌మెంట్లలో స్పోర్ట్స్ కోటా కింద ఉద్యోగాలు పొందటానికి రాష్ట్ర ప్రభుత్వం స్పోర్ట్స్ రిజర్వేషన్స్ కల్పించిందన్నారు. విద్యార్థులు కష్టపడి చదువుతూనే క్రీడల్లోనే రాణించాలన్నారు. కళాశాల ఫిజికల్ డైరెక్టర్ బి. ప్రభాకర్ మాట్లాడుతూ క్రికెట్, కబడ్డీ, ఖో-ఖో, చెస్, బ్యాడ్మింటన్, అథ్లెటిక్స్ బాస్కెట్‌బాల్ తదితర క్రీడలను బాలురకు, బాలికలకు వేరువేరుగా నిర్వహించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కే. రాజేందర్ రెడ్డి, గేమ్స్ కమిటీ సభ్యులు రాజేశ్వర్‌రావు, బి. శృతి, బి. రజిని పాల్గొన్నారు.

## 'అవకాశమిస్తే ఎమ్మెల్సీగా బరిలో ఉంటా'


హనుమకొండ టౌన్, ఫిబ్రవరి 5 : బీఆర్ఎస్ అధిష్ఠానం అవకాశం ఇస్తే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల బరిలో నిలుస్తానని, న్యాయవాదులు ఓటు నమోదు చేసుకోవాల నివికలాంగుల కార్పొరేషన్ మాజీ చైర్మన్ కె.వాసుదేవరెడ్డి కోరారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఓటరు నమోదులో భాగంగా సోమవారం వాసుదేవరెడ్డి జిల్లా కోర్టులో న్యాయవాదులను కలిసి ఓటు నమోదు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.


ఈనెల 9న బ్రహ్మాండమైన విడుదల




సంధ్య 35 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
అర్జున్ 70ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి | తారకరామ 70ఎంఎం - కాచిగూడ
ఇంద్రనాగేంద్ర 70 - కర్నన్‌ఘాట్ | శ్రీలక్ష్మి - కర్మన్‌ఘాట్ | మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట
కోణార్క్ 70 - దిల్‌సుఖ్‌నగర్ | SV సినీప్లెక్స్ 70ఎంఎం - పటాన్‌చెరు
వెంకటరమణ పద్మావతి - కాచిగూడ | అలంకార్ (ప్రతాప్) - లంగర్‌హౌస్
రామకృష్ణ 70ఎంఎం ఎ/సి - ఆబిడ్స్ | శ్రీకృష్ణ 70 ఎ/సి - ఆలియాబాద్
శ్రీరాములు ఎ/సి - మూసాపేట్ | సూపర్ 70 ఎ/సి - బాలాపూర్
ప్రశాంత్ ఎ/సి - సికింద్రాబాద్ | BR హైటెక్ 70 - మాదాపూర్
సుష్మ 70 ఎ/సి - వనస్థలిపురం | స్వప్న కాంప్లెక్స్ - కాటేదాన్
భుజంగ 70ఎంఎం - జీడిమెట్ల | శ్రీలక్ష్మి క.ము 70 - అల్వాల్
గోకుల్ 70 ఎ/సి - ఎర్రగడ్డ | శ్రీప్రేమ 70 ఎ/సి - తుక్కుగూడ
సంగీత 70 - ఆర్.సి.పురం | శ్రీరమణ 70ఎంఎం - అంబర్‌పేట
ఈశ్వర్ 70 - అత్తాపూర్ | గణేష్ 70 ఎ/సి - శంషాబాద్
శివశక్తి 70 ఎంఎం - కాప్రా | వెంకటేశ్వర 70 - తూప్రాన్
శ్రీదేవి 70 ఎ/సి - చిలకలగూడ | ముకుంద్ 70 - మేడ్చల్
శ్రీ సాయిరాం 70 - మల్కాజిగిరి | శివరంజని 70 - ఇస్నాపూర్
జ్యోతి 70 ఎ/సి - ఆర్‌సిపురం | వెంకటేశ్వర సాయి 70 - కీసర
శ్రీ కృష్ణ 70 ఎ/సి - ఉప్పల్ | వెంకటేశ్వర 70 - గుమ్మడిదల
వైజయంతి 70 ఎ/సి - నాచారం | సంతోష్ 70 ఎంఎం - ఇబ్రహీంపట్నం
సాయిరంగ 70 ఎ/సి - మియాపూర్ | మహేశ్వరి 70 ఎంఎం - మహేశ్వరం
మరియు మీ అభిమాన థియేటర్లలో
GLOBAL CINEMAS LLP

రేపే బ్రహ్మాండమైన విడుదల




సుదర్శన్ 35ఎంఎం - ఆర్.టి.సి. క్రాస్‌రోడ్స్ 8.00am
దేవి 70ఎంఎం - ఆర్.టి.సి. క్రాస్‌రోడ్స్ 8.00am
సంధ్య 70ఎంఎం - ఆర్.టి.సి. క్రాస్‌రోడ్స్ 8.00am
సంధ్య 35ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్‌రోడ్స్ 8.00,11.00,2.00,6.00,9.00
శాంతి 70ఎంఎం - నారాయణగూడ 7.45,9.00
విశ్వనాథ్ 70 - కూకట్‌పల్లి 8.00am | భ్రమరాంబ 70 - కూకట్‌పల్లి 7.45am | మల్లికార్జున 70 - కూకట్‌పల్లి 8.00am
మెగా 70ఎంఎం - దిల్‌సుఖ్‌నగర్ 8.00,11.15,2.15,6.15,9.15 | శ్రీరాములు 70 - మూసాపేట్ 7.45am
విజేత 70 ఎ/సి - బోరబండ 8.00am | మహాలక్ష్మి 70 - కొత్తపేట 8.20am
ఇంద్రనాగేంద్ర కర్మన్‌ఘాట్ 11.00,2.15 | భుజంగ 70 - జీడిమెట్ల 7.30am
బాలాజీ 70ఎంఎం - ఇసిఐఎల్ 11.15,2.15,6.15,9.15 | స్వప్న 70ఎంఎం ఎ/సి - కాటేదాన్ 11.15,2.15,6.00,9.00
వెంకటరమణ - వరంగల్ 8.00am
NATTIS ENTERTAINMENTS RELEASE

ఈ వారమే బ్రహ్మాండమైన విడుదల
సూపర్ స్టార్ రజనీకాంత్ గారు నటించిన




సప్తగిరి 70ఎంఎం - ఆర్.టి.సి. క్రాస్‌రోడ్ | మెగా 70ఎంఎం - దిల్‌సుఖ్‌నగర్


SUPER HIT నేడే చూడండి




ఇంద్రనాగేంద్ర 70 - కర్నన్‌ఘాట్ 6.15pm | స్వప్న 70 - కాటేదాన్ 11.15am

ACTION-PACKED BLOCKBUSTER నేడే చూడండి




SUPER HIT నేడే చూడండి




శాంతి 70 ఎంఎం - నారాయణగూడ 2.00,9.00
అర్జున్ 70ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి 11.30,2.30
మెగా 70ఎంఎం ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15
ఇంద్రనాగేంద్ర 70ఎంఎం - కర్మన్‌ఘాట్ 7.30,9.30
సాయిపూజ 70 - సూరారం 11.00,2.00,6.00,9.00

## రెండో రోజూ బిహార్ ఎమ్మెల్యేల క్యాంపు


ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 5 (ఆంధ్రజ్యోతి): రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం సమీపంలోని కాగజ్‌గట్ సిరి నేచర్స్ వ్యాలీ రిసార్టులో.. బిహార్ రాష్ట్రానికి చెందిన కాంగ్రెస్ ఎమ్మెల్యేల క్యాంపు రెండురోజూ కొనసాగింది. స్థానిక ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి దగ్గరుండి ఏర్పాట్లను చూసుకుంటున్నారు. రిసార్టు పరిసరాలకు ఇతరులెవరూ రాకుంట కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. 12న బిహార్ అసెంబ్లీలో అక్కడి సీఎం నితీశ్ విశ్వాసపరీక్ష ఎదుర్కోనున్న నేపథ్యంలో 11వ తేదీ వరకు ఈ క్యాంపు కొనసాగనున్నట్లు తెలిసింది.


SUPER HIT నేడే చూడండి



శాంతి 70 ఎంఎం - నారాయణగూడ 11.00.6.00

BLOCKBUSTER విజయవంతమైన 4వ వారం



సుదర్శన్ 35 ఎంఎం - ఆర్‌.టి.సి. క్రాస్‌రోడ్స్ 11.00.2.30.6.00.9.30
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

విజయవంతమైన 4వ వారం



సప్తగిరి 70ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్‌రోడ్స్
సంధ్య 70ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్‌రోడ్స్
మల్లికార్జున 70 - కూకట్‌పల్లి | BR హైటెక్ - మాదాపూర్
రాజధాని డీలక్స్ - దిల్‌సుఖ్‌నగర్ | అలంకార్ (ప్రతాప్) - లంగర్‌హౌస్
విమల్ 70ఎంఎం - బాలానగర్ | ముక్తాలక్ష్మి 70 - శంషాబాద్
అంజలి 70ఎంఎం - సికింద్రాబాద్ | VLS శ్రీదేవి 70 - చిలకలగూడ
కుమార్ 70ఎంఎం - కాచిగూడ | గోకుల్ 70 ఎ/సి - ఎర్రగడ్డ
పుష్ప 70ఎంఎం - వనస్థలిపురం | వైజయంతి 70 - నాచారం
ఇంద్రనాగేంద్ర 70 - కర్మన్‌ఘాట్ | సూపర్ 70 - బాలాపూర్
భుజంగ 70ఎంఎం - జీడిమెట్ల | సర్దార్ 70 ఎ/సి - అల్వాల్
శ్రీ సాయిరామ్ 70 - మల్కాజ్‌గిరి | శ్రీకృష్ణ 70 - హిమాయత్‌నగర్
జ్యోతి 70 ఎ/సి - ఆర్‌సిపురం | వెంకటేశ్వర 70 - గుమ్మడిదల
శ్రీ కృష్ణ 70 ఎ/సి - ఉప్పల్ | శివరంజని 70 - ఇస్నాపూర్
తాక్ఫూర్ 70 - ఇసివిల్ | ముఖబంద్ 70 - మేడ్చల్


# బాల్క సుమన్‌పై కేసు నమోదు

- సీఎంపై అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ పోలీస్‌స్టేషన్లలో కాంగ్రెస్ ఫిర్యాదులు
- ఒళ్లు దగ్గర పెట్టుకొని మాట్లాడు: వివేక్
- స్థాయి మరిచి మాట్లాడుతున్నడు: సంపత్
- తన్ని తరిమే పరిస్థితి తెచ్చుకోవద్దు: అద్దంకి
- గుండు కొట్టి ఊరేగిస్తాం: దయాకర్ గౌడ్

దిల్‌సుఖ్‌నగర్/మంచిర్యాల/దండేపల్లి/హైదరాబాద్, జనవరి 5(ఆంధ్రజ్యోతి): సీఎం రేవంత్‌రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్‌పై కేసు నమోదైంది. బాల్క సుమన్‌పై చర్యలు తీసుకోవాలంటూ కాంగ్రెస్ నాయకుడు పూదరి తిరుపతి నేతృత్వంలో సోమవారం రాత్రి మంచిర్యాల పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు స్పందించిన పోలీసులు.. బాల్క సుమన్‌పై 294-బి, 504, 506 సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. మరోవైపు.. హైదరాబాద్‌లోని చైతన్యపురి పోలీస్ స్టేషన్‌లోనూ రెడ్డి సంఘం కన్వీనర్ బద్దూరి వెంకటేశ్వర్‌రెడ్డి ఆయనపై ఫిర్యాదు చేశారు. రాజ్యాంగబద్ధ పదవిలో ఉన్న వ్యక్తిని కించపరిచే విధంగా వ్యాఖ్యానించారని ఫిర్యాదులో పేర్కొన్నారు. కాగా, బాల్క సుమన్ వ్యాఖ్యలపై కాంగ్రెస్ నేతలు ఫైర్ అయ్యారు. సుమన్ సంస్కారం లేకుండా మాట్లాడారని ఏఐసీసీ కార్యదర్శి సంపత్‌కుమార్ ధ్వజమెత్తారు. కేటీఆర్.. తన వెంట తిరిగే కుక్కను సీఎంపై ఉసిగొల్పాడని మండిపడ్డారు. బీఆర్ఎస్‌ను ప్రజలు ఇప్పటికే మడతపెట్టారన్నారు. ఓటమి మంచికేనంటూ కేటీఆర్ మాట్లాడుతున్నారని, ఆయనకు జీవితకాలం మంచే జరగాలని ఆ దేవుడిని కోరుకుంటున్నానన్నారు. బీఆర్ఎస్ నేతలు ఓటమి ఫ్రస్టేషన్‌లో మాట్లాడుతున్నారని, తన్ని తరిమేసే పరిస్థితి తెచ్చుకుంటున్నారని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి అద్దంకి దయాకర్ అన్నారు. ఇలాంటి చిల్లరగాళ్ల మాటలను పట్టించుకోవద్దని ప్రజలకు సూచించారు. కేటీఆర్ అండ్ టీమ్.. ఒళ్లు దగ్గర పెట్టుకుని మాట్లాడాలని హెచ్చరించారు. బాల్క సుమన్ ఒళ్లు దగ్గర పెట్టుకుని మాట్లాడితే మంచిదని.. రేవంత్‌రెడ్డిపై మరోసారి అనుచిత వ్యాఖ్యలు చేస్తే గుండు కొట్టించి గాడిదపై ఊరేగిస్తామని టీపీసీసీ అధికార ప్రతినిధి చనగాని దయాకర్ హెచ్చరించారు. అమాయక విద్యార్థుల జీవితాలతో ఆడుకున్న నీచుడు బాల్క సుమన్ అంటూ టీపీసీసీ ప్రధాన కార్యదర్శి చారుగొండ వెంకటేష్ అన్నారు. తెలంగాణ ఉద్యమంలో శ్రీకాంతా చారి, వేణుగోపాల్‌రెడ్డి చావుకు ఆయనే కారణమన్నారు. టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పున్నా కైలాశ్ నేత మాట్లాడుతూ సీఎం రేవంత్‌కు బాల్క సుమన్ చెప్పు చూపిస్తే.. తెలంగాణ ప్రజలు ఆయన్ను బట్టలూడదీసి కొడతారన్నారు. కాగా, ముఖ్యమంత్రి రేవంత్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన బాల్క సుమన్ ఒళ్లు దగ్గర పెట్టుకోవాలని చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ సూచించారు. దిగజారి మాట్లాడటం సరైందికాదని హితవు పలికారు. మంచిర్యాల జిల్లా దండేపల్లిలో బాల్క సుమన్ దిష్టిబొమ్మతో ర్యాలీ నిర్వహించి, దహనం చేశారు. అలాగే, చెన్నూరు పట్టణంలో మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ చిత్రపటానికి కాంగ్రెస్ నాయకులు చెప్పుల దండ వేసి నిరసన తెలిపారు.

# రేవంత్ జూటా సీఎం

(మొదటిపేజీ తరువాయి)

సమావేశంలో రాష్ట్ర అధికారులే చెప్పారు. అదే విషయాన్ని ఈఎన్‌సీ ప్రకటించారు. నెల రోజుల్లో ప్రాజెక్టులను అప్పగించాలని, సీఆర్పీఎఫ్ అనుమతితోనే ప్రాజెక్టుల వద్దకు ఇంజినీర్లు వెళ్లాలని, నిర్వహణ బాధ్యత రెండు రాష్ట్రాలదని పేర్కొంటూ ఆ తర్వాత కేంద్రం వెల్లడించిన మినిట్స్‌లోనూ ఉంది. దీనిపై 19న నేను ప్రెస్‌మీట్ పెట్టి ప్రశ్నించే వరకూ మంత్రులకు సోయి లేదు. ప్రాజెక్టులను అప్పగిస్తే రాష్ట్రానికి నష్టం కలుగుతుందని.. అప్పుడు గుర్తించారు. పదేళ్లలో కేఆర్ఎంబీకి తాము ఏ ప్రాజెక్టునూ అప్పగించలేదు. కానీ, కాంగ్రెస్ ప్రభుత్వం రెండు నెలల్లోనే ప్రాజెక్టులను ఢిల్లీ చేతిలో పెట్టి అడుక్కు తినే పని చేశారు"అని విమర్శించారు. ఇదంతా నిజం కాకుంటే ఉద్యోగులు, వారి జీతాల చెల్లింపు వరకు చర్చ ఎందుకు వచ్చిందో చెప్పాలని డిమాండ్ చేశారు. కేఆర్ఎంబీకి చెందిన 16, 17వ సమావేశాల్లో తెలంగాణ ఒప్పుకోలేదని మినిట్స్ కాపీలోనే ఉందంటూ.. అందులోని అంశాలను చదివి వినిపించారు. ఆ సమావేశానికి హాజరు కాని అప్పటి సీఎం కేసీఆర్ స్వయంగా ఎలా సంతకాలు చేస్తారని ప్రశ్నించారు. తప్పును ఒప్పుకోకుండా.. గత ప్రభుత్వమే ఒప్పుకొందంటూ అబద్ధాలు చెబుతున్నారని.. ఇంతకన్నా జుటా సీఎం ఎవరైనా ఉంటారా? అని ప్రశ్నించారు. సీఎం రేవంత్‌కు స్క్రిప్ట్ రాసిస్తున్న వారు అబద్ధాలనే రాసిస్తున్నారని, ఆయన్ను తప్పుదోవ పట్టించకుండా సరైన సమాచారం ఇస్తే బాగుటుందని ఎద్దేవా చేశారు. ప్రాజెక్టులను బోర్డుకు అప్పగించి రాష్ట్ర ప్రజల భవిష్యత్తును తాకట్టు పెట్టొద్దని కోరారు. రేవంత్ అబద్ధాలకు తాను ఇస్తున్న వివరణ శాంపిల్ మాత్రమేనని, అసెంబ్లీ వేదికగా ప్రజలకు వాస్తవాలు చెబుతామని, పూర్తి సినిమా ముందుందన్నారు. కాంగ్రెస్ నేతలు కూడా ప్రిపేర్ అయి రావాలని, గతంలో మాదిరిగా అడ్డంగా దొరికిపోయే పరిస్థితి తెచ్చుకోవద్దని సూచించారు.



### రాయలసీమ లిఫ్ట్‌ను వ్యతిరేకించాం

పోతిరెడ్డిపాడు విషయంలో పదవులకు ఆశపడి పెదవులు మూసుకున్నారంటూ రేవంత్ చేసిన ఆరోపణల్లో వాస్తవం లేదని హరీశ్ స్పష్టం చేశారు. 2005 జూలై 4న తాము మంత్రి పదవులకు రాజీనామా చేసి కాంగ్రెస్ సర్కారు నుంచి బయటకు వచ్చామని, అదే ఏడాది సెప్టెంబర్ 13న అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం పోతిరెడ్డిపాడుపై జీవో తెచ్చిందన్నారు. పదవుల కోసం పార్టీలు మారిన చరిత్ర రేవంత్‌దని, ఉల్టా చోర్ కొత్వాల్ కే డాంటే లాగా తమపై నిందలు వేయడం తగదన్నారు. రాయలసీమ లిఫ్ట్‌ను కేసీఆర్ వ్యతిరేకించారని, రెండో అపెక్స్ కమిటీ మీటింగ్‌లోనూ ఈ అంశాన్ని ప్రస్తావించారని గుర్తు చేశారు. ప్రాజెక్టులు ఇచ్చింది ఎవరు.. ఎవర్ని చెప్పులతో కొట్టాలో రేవంత్ రెడ్డి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. నాడు కేంద్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పెద్దలే విభజన చట్టం రూపొందించారని, బిల్లులోని అంశాల గురించి తెలుసుకోకుండా వితండవాదం చేయడం తగదన్నారు. మితిమీరిన అహంకారం, అబద్ధాలు, సంస్కారం లేని భాష, వికారమైన ధోరణి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిలో కనిపించాయని హరీశ్ ధ్వజమెత్తారు. కేసీఆర్ పట్ల నీచమైన భాషలో దూషణలకు పాల్పడ్డారన్నారు. ఆయన ధోరణి చూసి ఒక సీఎం ఇలా మాట్లాడతారా? అని తెలంగాణ ప్రజలు అసహ్యించుకుంటున్నారని పేర్కొన్నారు. కాగా, ఉమ్మడి రాష్ట్రంలోనే నీళ్లు బాగుండేవని, తెలంగాణ వచ్చాక అన్యాయం జరిగిందని మంత్రి ఉత్తమ్ చేసిన వ్యాఖ్యలు అమరుల త్యాగాలను తప్పుపట్టేలా ఉన్నాయని హరీశ్ ఆరోపించారు. నాడు కాంగ్రెస్ పాలనలో జరిగిన అన్యాయాలను తమ ప్రభుత్వం సరి చేసిందని పేర్కొన్నారు.

# చెత్త సీఎంను చెప్పుతో కొడతా

- మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్
- చెప్పు చూపిస్తూ పరుష పదజాలంతో దూషణ
- మాకూ ముతక కూతలు వస్తాయి: జగదీశ్‌రెడ్డి, ప్రశాంత్‌రెడ్డి

(ఆంధ్రజ్యోతి న్యూస్ నెట్‌వర్క్)

రండ పనులు చేసింది మీరు.. అంటూ కేసీఆర్‌ను ఉద్దేశించి సీఎం రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలపై బీఆర్ఎస్ నేతలు ఘాటుగా స్పందించారు. రేవంత్‌ను ఉద్దేశించి ప్రచురించలేని భాషలో దుర్భాషలాడారు. మాజీ మంత్రులు, మాజీ ఎమ్మెల్యేలు పరుష పదజాలంతో దూషించారు. చెత్త సీఎం రేవంత్‌ను చెప్పుతో కొడతానంటూ మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. చెప్పు చూపిస్తూ తీవ్ర పదజాలంతో దుర్భాషలాడారు. మంచిర్యాల, పెద్దపల్లిలో ఆయన మాట్లాడారు. "కాలం కలిసొచ్చి అందలమెక్కావ్.. నీ అదృష్టమో, తెలంగాణ ప్రజల దురదృష్టమో ముఖ్యమంత్రి కుర్చీలో కూర్చున్నవ్. గతంలో చిల్లర మాటలు మాట్లాడిన నువ్వు.. ఇప్పుడు ముఖ్యమంత్రి స్థాయిలో పద్ధతిగా మాట్లాడాలె. పదేళ్ల పాటు తెలంగాణను బ్రహ్మాండంగా అభివృద్ధి చేసిన నాయకుడు కేసీఆర్‌ను తిడితే ఊరుకోం.. చెప్పుదీసి కొడుతా.. ఖబడ్దార్" అని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ పార్టీలో పది మంది ముఖ్యమంత్రులు ఉన్నారని, ఎప్పుడు ఎవడు కుర్చీ లాగుతాడో, ఎవరు అంగీ లాగు లాగుతాడో తెలియని పరిస్థితి ఉందన్నారు. అదానీని రాహుల్ గాంధీ విమర్శిస్తే, రేవంత్ రెడ్డి దావోస్ వెళ్లి రూ.12 వేల కోట్ల పెట్టుబడులకు ఎలా అంగీకరించారని ప్రశ్నించారు. ఇప్పటిదాకా రైతు బంధు డబ్బులు వేయని ప్రభుత్వం.. కాంట్రాక్టర్లకు బిల్లులు మాత్రం చెల్లించిందని మండిపడ్డారు. మంత్రి శ్రీనివాస్‌రెడ్డికి చెందిన రాఘవ కన్‌స్ట్రక్షన్స్‌కు సైతం పెద్ద మొత్తంలో బిల్లులు చెల్లించారన్నారు. నల్లగొండ జిల్లా మిర్యాల గూడలో మాజీ మంత్రులు జగదీశ్ రెడ్డి, వేముల ప్రశాంత్‌రెడ్డి మాట్లాడుతూ హామీలు అమలు చేయలేని రేవంత్‌రెడ్డి.. కేసీఆర్‌పై నెపం వేసి తప్పించుకోవాలని చూస్తున్నారని విమర్శించారు. 100 రోజుల్లో ఆరు గ్యారెంటీలను అమలు చేయకపోతే కాంగ్రెస్ నాయకులను ప్రజలే వెంటబడి చెప్పులతో కొడతారన్నారు. నిండా మూడు



ఫీట్లు లేని సీఎం.. ఎమ్మెల్యే కంటే హీనంగా మాట్లాడుతున్నారన్నారు. తిట్టదలుచుకుంటే.. తమకూ మరిన్ని ముతక కూతలు వస్తాయని హెచ్చరించారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో నాగార్జున సాగర్ ప్రాజెక్టుపైకి ఏపీ పోలీసులు దండెత్తి వచ్చారని, కోడ్ అమలులో ఉండడంతో అప్పటి సీఎం కేసీఆర్ అధికారులకు ఆదేశాలు ఇవ్వలేకపోయారని తెలిపారు. యాదగిరిగుట్టలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ రేవంత్‌రెడ్డి సీఎం అనే విషయాన్ని మరిచిపోయారని, ఇంకా టీపీసీసీ అధ్యక్షుడిలాగే వ్యవహరిస్తున్నారని ఎమ్మెల్యే కడియం శ్రీహరి విమర్శించారు. "ప్రభుత్వ అసమర్థతను, చేతగానితనాన్ని ప్రశ్నిస్తే వంద గజాల లోతున బీఆర్ఎస్‌ను బొంద పెడతావా? బీఆర్ఎస్‌ను బొంద పెట్టేటోళ్లు.. ఇకపైనా పుట్టబోరు. కేసీఆర్‌నే అసభ్య పదజాలంతో దూషిస్తావా.. బుద్ధి ఉందా నీకు" అని నిలదీశారు. రేవంత్ మాట తీరు ఇలాగే ఉంటే తెలంగాణ ప్రజలు ఆయనకు ఘోరీ కట్టడం ఖాయమన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన కొన్ని రోజుల్లోనే ప్రాజెక్టుల అప్పగింతకు ఒప్పందం చేసుకున్నారని, వచ్చే ఐదేళ్లలో తెలంగాణను ఏపీలో కలిపినా కలిపేస్తారని మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి విమర్శించారు. పెద్దపల్లిలో ఆయన మాట్లాడుతూ శ్రీశైలం, నాగార్జున సాగర్ ప్రాజెక్టులను కేఆర్ఎంబీకి అప్పగించేందుకు బీఆర్ఎస్ ప్రభుత్వం ఒప్పుకోలేదని స్పష్టం చేశారు.



## నేడు తెలంగాణభవన్‌కు మాజీ సీఎం కేసీఆర్

- కృష్ణానది పరివాహక జిల్లాల నేతలతో సమావేశం
- కేఆర్ఎంబీకి ప్రాజెక్టులను అప్పగించడంపై చర్చ

హైదరాబాద్, ఫిబ్రవరి 5 (ఆంధ్రజ్యోతి): అసెంబ్లీ ఎన్నికల ముందు పార్టీ కార్యాలయానికి వచ్చిన బీఆర్ఎస్ అధినేత కె.చంద్రశేఖర్‌రావు.. ఫలితాల వెల్లడి తర్వాత తొలిసారి మంగళవారం రానున్నారు. ఎర్రవెల్లి వ్యవసాయ క్షేత్రంలో కాలు జారడంతో ఆయనకు తుంటి శస్త్రచికిత్స చేసిన విషయం విదితమే. దాన్నుంచి కోలుకున్న కేసీఆర్.. ఈ నెల 2న గజ్వేల్ ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేశారు. అదేరోజు నందినగర్‌లోని తన నివాసంలో పార్టీ నేతలతో సమావేశమయ్యారు. మంగళవారం తెలంగాణ భవన్‌కు రానున్నారు. ఈ సందర్భంగా కృష్ణానది పరివాహక జిల్లాలకు చెందిన వారితోపాటు బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నేతలతో కేసీఆర్ సమావేశమవుతారు. నాగార్జున సాగర్, శ్రీశైలం సహ కృష్ణానది మీద ఉన్న ప్రాజెక్టులను కేంద్రానికి అప్పగించడాన్ని ఖండిస్తూ.. కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న రైతు వ్యతిరేక నిర్ణయాలను ప్రజల్లో ఎండగట్టేందుకు ఏం చేయాలన్న దానిపై ఆయన చర్చిస్తారు. అంతేకాకుండా కేఆర్ఎంబీ పరిధిలోకి ప్రాజెక్టులను తీసుకువెళ్లడాన్ని నిరసిస్తూ.. త్వరలోనే నల్గొండలో చేపట్టనున్న భారీ బహిరంగ సభకు ఏర్పాట్లు, ఇతర కార్యాచరణపై పార్టీ నేతలకు కేసీఆర్ దిశానిర్దేశం చేయనున్నారు.

## నేడు మేడిగడ్డను సందర్శించనున్న కర్ణాటక ఎమ్మెల్యేలు!

మహదేవపూర్ రూరల్, ఫిబ్రవరి 5 : కర్ణాటక అసెంబ్లీ స్పీకర్‌తో పాటు 11మంది ఎమ్మెల్యేల బృందం నేడు మేడిగడ్డ బ్యారేజీని సందర్శించనున్నట్లు తెలిసింది. ఈ మేరకు విశ్వసనీయవర్గాల ద్వారా సమాచారం అందింది. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన అనంతరం కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవినీతిపై విచారణ చేపట్టిన సంగతి తెలిసిందే. విచారణలో భాగంగానే మేడిగడ్డ బ్యారేజీతో పాటు కన్నెపల్లి పంప్‌హౌస్, మహదేవపూర్ ఇరిగేషన్ సబ్ డివిజన్ కార్యాలయాల్లోనూ ఇప్పటికే రెండు విడతలుగా విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ శాఖ తనిఖీలు నిర్వహించింది. కాగా, విజిలెన్స్ ఇంకా ప్రభుత్వానికి నివేదిక అందించకముందే కర్ణాటక స్పీకర్, ఎమ్మెల్యేలు మేడిగడ్డ బ్యారేజీ సందర్శనకు రానుండడం చర్చనీయాంశంగా మారింది.

# కేసీఆర్, జగన్ కుట్రతోనే సాగర్ ఆక్రమణ

**పోలింగ్‌ను ప్రభావితం చేసే కుట్ర దాగుంది..కృష్ణా ప్రాజెక్టుల్ని బోర్డుకు అప్పగించే ప్రసక్తేలేదు: ఉత్తమ్**

హైదరాబాద్, ఫిబ్రవరి 5 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలను ప్రభావితం చేయాలన్న కేసీఆర్-జగన్ కుట్రలో భాగంగానే.. తెలంగాణలో పోలింగ్ రోజున నాగార్జున సాగర్ డ్యామ్‌ను ఏపీ పోలీసులు ఆక్రమించారని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆరోపించారు. జగన్, కేసీఆర్ మాట్లాడుకున్నాకే.. ఎన్నికల్లో కేసీఆర్‌కు రాజకీయ ప్రయోజనం కల్పించడానికే గత ఏడాది నవంబరు 29న సాగర్ ఆక్రమణ జరిగిందని ఆయన ఆక్షేపించారు. సచివాలయంలో సోమవారం విలేకరులతో మాట్లాడిన మంత్రి.. కృష్ణా ప్రాజెక్టులను బోర్డుకు అప్పగించబోమని, అలాంటి ఆలోచనే లేదని తేల్చిచెప్పారు. హరీశ్‌రావులాగా పెట్రోల్ పోసుకొని నాటకాలాడి.. ఇంకొకరి ఆత్మహత్యకు తామెప్పుడూ కారణం కాలేదని స్పష్టంచేశారు. "మీరు ఉద్యమ సమయంలోనే బ్లాక్‌మెయిలర్లు. ఆ లెక్కలు బయటపెట్టాలా?" అన హరీశ్‌రావును ఉద్దేశించి మంత్రి నిప్పులు చెరిగారు. తెలంగాణ రావడానికి నాడు కేంద్ర హోం మంత్రిగా చిదంబరం నిర్వహించిన అఖిలపక్ష సమావేశమే కారణమని, ఆ భేటీ అనంతరం కేంద్రాన్ని ఒప్పించి, తెలంగాణ ఏర్పాటుకు చిదంబరం చేసిన ప్రయత్నాలు కీలకమని గుర్తుచేశారు. "ఈ విషయం నీకు (హరీష్‌రావు) తెలియకుంటే.. నీ మామను అడుగు" అని మండిపడ్డారు. ఉమ్మడి రాష్ట్రంలో కన్నా తెలంగాణ ఏర్పడ్డాక, టీఆర్ఎస్ పాలనలోనే తెలంగాణకు కృష్ణా జలాల విషయంలో అన్యాయం జరిగిందని మంత్రి ధ్వజమెత్తారు. సాగర్, శ్రీశైలం ప్రాజెక్టులను అప్పగించడానికి తమకు



ఎలాంటి అభ్యంతరాలూ లేవని 16వ కృష్ణాబోర్డు సమావేశంలో చెప్పింది టీఆర్ఎస్ ప్రభుత్వమేనని.. తెలంగాణ ప్రజల ప్రయోజనాలను దెబ్బతీసే నిర్ణయాలన్నీ టీఆర్ఎస్ ఒప్పందం చేసుకుందని, రైతాంగానికి, ప్రజలకు అన్యాయం చేసిందే టీఆర్ఎస్ అని మంత్రి దుయ్యబట్టారు. ఉమ్మడి ఏపీకి బచావత్ ట్రైబ్యునల్ 811 టీఎంసీల కృష్ణా జలాలను కేటాయించగా.. అందులో ఏపీకి 66 శాతం(512 టీఎంసీలు), తెలంగాణకు 34 శాతం(299 టీఎంసీలు) కేటాయింపుపై 2015లో టీఆర్ఎస్ ప్రభుత్వమే ఒప్పందం చేసుకుందని, ఆ అన్యాయం పదేపదే కొనసాగిందని మండిపడ్డారు. 2023-24 బడ్జెట్ డిమాండ్ బుక్‌లో తెలంగాణ పాలసీ ప్రకటనలో భాగంగా శ్రీశైలం, నాగార్జునసాగర్‌ను కృష్ణాబోర్డుకు, పెద్దవాగు ప్రాజెక్టును గోదావరి బోర్డుకు అప్పగించడానికి నిర్ణయం తీసుకున్నట్లు శాసనసభలో ప్రకటించిందని గుర్తుచేశారు. అంతేకాక.. ఆయా ప్రాజెక్టుల నిర్వహణ కోసం సీడ్ మనీ కింద బోర్డులకు చెరో రూ.200 కోట్లను ఇవ్వాలనే నిర్ణయం తీసుకున్నట్లు ప్రకటించిందని.. ఇప్పుడు అబద్ధాలతో ప్రజలను మోసం చేస్తోందని ఆక్షేపించారు. తాము మంత్రులుగా ప్రమాణస్వీకారం చేసి 56 రోజులైందని.. ఈ 56 రోజుల్లో ప్రాజెక్టుల అప్పగింతపై ఎలాంటి నిర్ణయమూ తీసుకోలేదని స్పష్టం చేశారు. నీటిపారుదల శాఖపై శ్వేతపత్రం విడుదల చేయడంతో పాటు అన్ని అంశాలపై చర్చకు సిద్ధంగా ఉన్నామన్నారు.

కేసీఆర్ సీఎంగా ఉన్నప్పుడు జగన్‌తో జరిపిన ఏకాంత చర్చల తర్వాతే.. శ్రీశైలం నుంచి రోజూ 8 టీఎంసీల తరలింపుపై రాయలసీమ ఎత్తిపోతల పథకం జీవో విడుదలయిందని ఉత్తమ్ గుర్తుచేశారు. అపెక్స్ కౌన్సిల్ సమావేశానికి హాజరు

### ఏకాంత చర్చల ఫలితమే..

కాకుండా.. రాయలసీమ టెండర్లు ఖరారయ్యాకే కేసీఆర్ అపెక్స్ కౌన్సిల్‌కు వెళ్లారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాగే.. పదేళ్ల అధికారంలో ఉన్నప్పటికీ కృష్ణా బేసిన్‌లోని పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేయలేదని, పాలమూరు-రంగారెడ్డి నిర్మాణ అంచనాలు పెంచుకుంటూ పోయారని, ఈ ప్రాజెక్టులో రూ.27500 కోట్లు ఖర్చుపెట్టినా ఒక్క ఎకరాకు నీళ్లివ్వలేదని నిప్పులు చెరిగారు. కల్వకుర్తి, బీమా, నెట్టెంపాడు, కోయిల్‌సాగర్‌తో పాటు శ్రీశైలం లెఫ్ట్ బ్యాంక్ కెనాల్ (ఎస్ఎల్‌బీసీ) టన్నెల్ ప్రాజెక్టులను కూడా పూర్తిచేయలేదని ఉత్తమ్ మండిపడ్డారు.

# ఆర్టీసీ ఆదాయానికి గండి!

**కొన్నేళ్లుగా పేరుకుపోయిన లీజు బకాయిలు**

- ఏటా రావాల్సింది 100కోట్లపైనే
- సగం కూడా వసూలు చేయని పరిస్థితి
- బీఆర్ఎస్ హయాంలో ఒత్తిళ్లే కారణం
- కాంగ్రెస్ వచ్చాక లీజుదారులకు నోటీసులు
- లీజులు రద్దు, స్థలాల స్వాధీనానికి యత్నం

హైదరాబాద్, ఫిబ్రవరి 5(ఆంధ్రజ్యోతి): బీఆర్ఎస్ పాలకుల నిర్లక్ష్యానికితోడు రాజకీయ ఒత్తిళ్ల కారణంగా ఆర్టీసీ ఆదాయానికి భారీగా గండి పడింది. లీజు బకాయిల వసూళ్లు చేపట్టకుండా అధికారులను నియంత్రించడంతో ఆర్టీసీ ఖజానాకు రావాల్సిన కోట్లాది రూపాయల నిధులు నిలిచిపోయాయి. టికెట్ చార్జీల చెల్లింపుల్లో కేవలం రూ.10 వ్యత్యాసం వస్తేనే కండక్టర్లను సస్పెండ్ చేసే యాజమాన్యం.. లీజుదారుల నుంచి కోట్లాది రూపాయలు వసూలు చేయకుండా ఏళ్ల తరబడి నుంచి చోద్యం చూడడంలో ఆంతర్యమేమిటన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఆర్టీసీ బస్టాండ్లలోని స్టాళ్లను అద్దెకు ఇవ్వడం, స్థలాలను లీజుకు ఇవ్వడం ద్వారా ఆర్టీసీకి ఏటా 100 కోట్లకు పైగా ఆదాయం వస్తోంది. కానీ, గత బీఆర్ఎస్ పాలకుల నిర్లక్ష్య ధోరణి.. కారణంగా సగానికిపైగా ఆదాయం నిలిచిపోయినట్టు తెలిసింది.

### కొన్ని ఉదాహరణలు..

గ్రేటర్ హైదరాబాద్ రీజియన్‌లో సిటీ బస్సుల్లో వాణిజ్య ప్రకటనల కోసం ఆర్టీసీతో గో రూరల్ ఇండియా సంస్థ ఒప్పందం కుదుర్చుకుంది. 2015 సెప్టెంబరు నుంచి 2021 సెప్టెంబరు వరకు రూ.22కోట్లు చెల్లించాలి. కానీ, గడువులోగా బకాయిలను వసూలు చేయడంలో ఆర్టీసీ అధికారులు విఫలమయ్యారనే ఆరోపణలున్నాయి. హైదరాబాద్ రీజియన్‌కు రూ.10.75 కోట్లు, సికింద్రాబాద్ రీజియన్‌కు రూ.10.98 కోట్లు బకాయిలు పేరుకుపోయాయి. గడువులోగా చెల్లించని పక్షంలో ఒప్పందాన్ని రద్దు చేసుకునే అవకాశం ఉన్నప్పటికీ ఆర్టీసీ అధికారులు చర్యలు తీసుకోకుండా అప్పటి అధికారపార్టీ నేతలు అడ్డుపడినట్టు తెలిసింది. ఇక, ఎంజీబీఎస్‌లో స్టాళ్ల కేటాయింపులో సైతం అవకతవకలు జరిగినట్టు ఫిర్యాదులున్నాయి. ఆర్టీసీ కళామండపం లీజు విషయంలోనూ ఇదే తంతు చోటు చేసుకుంది. ఏళ్ల తరబడి నిర్వహణ బాధ్యతలు పొందిన అధికార పార్టీ నేతలు సుమారు రూ.8కోట్లకుపైగా ఎగవేసినట్టు అధికారులు తెలిపారు. ఇక, నిజామాబాద్‌లో ఆర్టీసీ స్థలాన్ని లీజుకు తీసుకుని వాణిజ్య సముదాయాన్ని నిర్మించి, అద్దెకు ఇచ్చి ఆదాయం పొందుతున్న రాజకీయ నాయకుడిపై చర్యలు తీసుకోవడంలో ఆర్టీసీ విఫలమైందన్న ఆరోపణలున్నాయి. కరీంనగర్, నల్లగొండ, రాణిగంజ్, మియాపూర్, దిల్‌సుఖ్‌నగర్ ప్రాంతాల్లోని స్థలాలు, భవనాల లీజుదారుల నుంచి భారీ మొత్తంలో బకాయిలు రావాల్సి ఉన్నట్లు అధికార వర్గాలు పేర్కొంటున్నాయి. తాజాగా బీఆర్ఎస్ గద్దె దిగి కాంగ్రెస్ అధికారంలోకి రావడంతో ఆర్టీసీ అధికారులు రంగంలోకి దిగారు. బకాయిల వసూళ్ల కోసం లీజుదారులకు నోటీసులు జారీ చేస్తున్నారు. లీజుదారులు స్పందించని పక్షంలో ఒప్పందాలను రద్దు చేసి, స్థలాలు, నిర్మాణాలను తిరిగి స్వాధీనం చేసుకునేందుకు ప్రయత్నిస్తున్నారు.







సమావేశంలో మాట్లాడుతున్న ఏసీపీ భోజరాజు

## ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

ఖిలావరంగల్, ఫిబ్రవరి 5: రోడ్డు ప్రమాదాలను అరికట్టేందుకు ట్రాఫిక్ నియమ, నిబంధనలు తప్పకుండా పాటించాలని వరంగల్ ట్రాఫిక్ ఏసీపీ ముక్కెర భోజరాజు అన్నారు. సోమవారం ఖిలావరంగల్ పెట్రోల్ పంపు వద్ద గల ట్యాలెంట్ హైస్కూల్‌లో విద్యార్థులకు రోడ్డు ప్రమాదాలు- నివారణ చర్యలపై విద్యార్థులకు అవగాహన సదస్సును నిర్వహించారు. ఏసీపీ మాట్లాడుతూ విద్యార్థులు సెల్‌ఫోన్‌ల వాడకంతో విద్యార్థుల భవిష్యత్తును నాశనం చేసుకోవద్దన్నారు. టెన్త్ విద్యార్థులు 10 జీపీఏను సాధించాలన్నారు. కార్యక్రమంలో ట్రాఫిక్ సీఐ వెంకన్న, ప్రధానోపాధ్యాయుడు రవిందర్ పాల్గొన్నారు.



లహరి బస్సులను ప్రారంభిస్తున్న మంత్రులు పొన్నం ప్రభాకర్, సీతక్క

# 'లహరి' బస్సులను ప్రారంభించిన మంత్రులు

### హనుమకొండ- వైజాగ్ మార్గంలో అందుబాటులోకి..

ములుగు, ఫిబ్రవరి 5: ఆర్టీసీ సంస్థ నూతనంగా కొనుగోలు చేసిన నాలుగు 'లహరి' నాన్ ఏసీ స్లీపర్ కమ్ సీటర్ బస్సులను రాష్ట్ర రవాణ శాఖామంత్రి పొన్నం ప్రభాకర్, పంచాయతీరాజ్, గ్రామీ ణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క సోమవారం ప్రారంభించారు. మేడారంలోని తాత్కాలిక బస్టాండు వద్ద వీటికి జెండా ఊపారు. డ్రైవర్లను మంత్రి పొన్నం అభినందించారు. వరంగల్-2 డిపో పరిధిలో హనుమకొండ- విశాఖపట్నం రూట్‌లో ఈ బస్సులు నడిపించనున్నారు. ప్రతీరోజు సాయంత్రం 3 గంటలు, 5 గంటలకు బస్సులు బయలుదేరుతాయని డిపో మేనేజర్ జి.సురేష్ తెలిపారు. 48సీట్ల సామర్థ్యం కలిగిన ఈ బస్సులలో 33 సీటింగ్ సీట్లు, 15స్లీపర్ బెర్త్‌లు ఉంటాయని తెలిపా రు. సీసీ కెమెరా, టైమర్ సదుపాయం కల్పించామని చెప్పారు. ఆన్‌లైన్ ద్వారా టికెట్లు బుక్ చేసుకోవచ్చని, బస్టాండులోని కౌంటర్‌లో కూడా టికెట్ తీసుకునే వీలుందన్నారు. ఈ బస్సులు ములుగు, ఏటూరునాగారం, మంగపేట, మణుగూరు మీదుగా విశాఖపట్నం వెళ్తాయని వివరించారు. ఈ అధునాతన బస్సులలో 556కిలోమీటర్ల దూరం ప్రయాణం సౌకర్యవంతంగా ఉంటుందని తెలిపారు. ఖచ్చితమైన సమయానికి గమ్యస్థానానికి చేర్చడం జరుగుతుందన్నారు.

## ఎదురుపిల్ల పండుగ వాల్‌పోస్టర్ ఆవిష్కరణ



వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న మంత్రులు

ములుగు కలెక్టరేట్, ఫిబ్రవరి 5: ములుగులోని గట్టమ్మతల్లి దేవాలయం వద్ద నాయకపోడ్‌లు, పూజారులు నిర్వహించనున్న ఎదురుపిల్ల పండుగ వాల్ పోస్టర్‌ను రాష్ట్ర రోడ్డు రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీ ణాభివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమశాఖ మంత్రి ధనసరి సీతక్కలు అధికారులతో కలిసి ఆవిష్కరించారు. గట్టమ్మతల్లిని దర్శించుకుని సోమవారం మంత్రులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ మొదటి మొక్కుల తల్లి గట్టమ్మకు పూజలు నిర్వహి స్తున్న పూజారులు, ఆదివాసీ నాయకపోడ్‌లకు రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని అన్నారు. 14న జరిగే ఎదురుపిల్ల పండుగకు అన్ని సౌకర్యాలు కల్పించేందుకు జిల్లా యంత్రాంగం చర్యలు తీసుకుంటుందని అన్నారు. కార్యక్రమంలో కలెక్టర్ ఇలా త్రిపాఠి, అదనపు కలెక్టర్ శ్రీజ, ఎస్పీ శబరీశ్, అధికారులతోపాటు పూజారులు కొత్త సదయ్య, లక్ష్మయ్య, సురేందర్, చిర్ర రాజేందర్, రాజేష్, అరిగెల సుమతి, సరోజన, నిర్మల పాల్గొన్నారు.

## జాతర పరిసరాల్లో ఆక్టోపస్ తనిఖీలు

మేడారం, ఫిబ్రవరి 5 : మేడారం జాతర పరిసరాల్లో ఆక్టోపస్(టెర్రరిస్ట్) నిరోధక, నిఘా పోలీస్ విభాగం సోమవారం తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆక్టోపస్ ఏస్పీ చెన్నోలు లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ఆసియా ఖండంలోనే పెద్దదైన మేడారం మహా జాతరకు టెర్రరిస్టుల ప్రమాదం ఉందనే సర్వేలు సోమవారం నిర్వహించామని తెలిపారు. మేడారం మహా జాతరలకు కోటిన్నరకు పైగా భక్తులు తరలివస్తారని అధికారుల అంచనాలతో సర్వేలు నిర్వహించడం జరిగిందని తెలిపారు.

# 'ఉపాధి' కూలీల సమీకరణ పెంచాలి: కలెక్టర్

వరంగల్ కలెక్టరేట్, ఫిబ్రవరి 5: జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కూలీల సమీకరణ పెంచాలని కలెక్టర్ పి.ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో ఈజీఎస్, ఎన్ఆర్, ఏపీవోలు, ఎంపీడీవోలు సిబ్బందితో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని క్షేత్ర స్థాయిలో పకడ్బందీగా అమలు చేయడానికి సంబంధిత అధికారులు కృషి చేయాలన్నారు. మండలాల వారీగా కూలీల ఏర్పాటు పనులు చేయుటకు డీఆర్‌డీఏ ఆధ్వర్యంలో రివ్యూ నిర్వహించి చర్యలు తీసుకోవాలన్నారు. వచ్చే సమావేశానికి ఈజీఎస్ కార్యక్రమాల్లో లోటుపాట్లను సరిదిద్దుకొని అన్ని అంశాలపై పురోగతి కనబడాలని స్వచ్ఛ భారత్ మిషన్‌లో భాగంగా వ్యక్తి గత మరుగుదొడ్లు ఏజెన్సీ ద్వారా ఎన్ఆర్ ఈజీఎస్ ద్వారా నిర్మించుకున్న వారి వివరాలను యాప్‌లో అప్‌లోడ్ చేయాలన్నారు. నర్సరీ కార్యకలాపాలపై ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు. ఈజీఎస్ పారా మీటర్లు వంద రోజులు పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, డీఆర్‌డీవో పీడీ సంపత్‌రావు, జడ్పీ సీఈవో రాంరెడ్డి, డీపీవో కల్పన, ఏపీవోలు,ఈసీలు, ఎంపీడీవోలు పాల్గొన్నారు.



ఉపాధి పథకంపై అధికారులతో సమావేశం నిర్వహిస్తున్న కలెక్టర్

### నర్సంపేట ఆస్పత్రిలో వసతులు కల్పించాలి..

నర్సంపేటలో జిల్లా ఆస్పత్రి వైద్య కళాశాల నిర్వహణకు మౌలిక వసతులు సమకూర్చాలని మెడికల్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్ డైరెక్టర్ విమలథామస్ అన్నారు. సోమవారం కలెక్టర్ పి.ప్రావీణ్యతో కలిసి అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. నర్సంపేటలో పనుల పురోగతిని క్షేత్రస్థాయిలో పరిశీలించిన ఆమె అనంతరం అధికారులతో సమీక్షించారు. 250 పడకలతో నిర్మాణంలో ఉన్న జిల్లా ఆస్పత్రి తాత్కాలికంగా మెడికల్ కళాశాల నిర్వహణకు మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేసి ఏప్రిల్‌నెలలో తరగతులు ఆస్పత్రి ప్రారంభించేలా చర్యలు తీసుకో వాలని సూచించారు. కార్యక్రమంలో ఆర్‌డీవో కృష్ణవే ణి, వైద్య సేవల అభివృద్ధి సంస్థ ఎస్ఈ దేవేందర్ కుమార్, డీఈ రాజశేఖర్, కళాశాల ప్రిన్సిపాల్ కిషన్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# మిర్చి రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలి

### తెలంగాణ రైతు సంఘం గౌరవాధ్యక్షుడు వెంకటనారాయణ

వరంగల్‌టౌన్, ఫిబ్రవరి 5: మిర్చి రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని తెలంగాణ రైతు సంఘం గౌరవ అధ్యక్షుడు ఆచార్య కూరపాటి వెంకటనారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం తెలంగాణ రైతు సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు సోమిడి శ్రీనివాస్ అధ్యక్షతన ప్రతినిధుల బృందం ఏనుమాముల వ్యవసాయ మార్కెట్‌ను సందర్శించింది. ఈ సందర్భంగా మార్కెట్లోని మిర్చి యార్డును సందర్శించి రైతులను కలిసి ధరల గురించి అడిగి తెలుసుకున్నారు. ధరలు పూర్తిగా తగ్గించి కొనుగోలు చేస్తున్నారని, రెండు సంవత్సరాల క్రితం ధరతో పోలిస్తే చాలా తక్కువకు కొనుగోలు చేస్తున్నారని వాపోయారు. అదే సమయంలో మిర్చి యార్డులో భూపాలపల్లి చిల్పూరు గ్రామానికి చెందిన మిర్చి మహిళా రైతు చిర్ర రమణక్క స్పృహ కోల్పోగా దగ్గరకు వెళ్లి పరామర్శించి ఎంజీఎంకు తరలించేందుకు కృషి చేశారు. తదుపరి రైతు సంఘం ప్రతినిధులు మార్కెట్ కార్యాలయానికి వెళ్లి మార్కెట్ కార్యదర్శి సంగయ్యను కలిసి రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించారు. అనంతరం వెంకటనారాయణ మాట్లాడుతూ.. మార్కెట్లో మిర్చి ధరలు స్థిరంగా లేకపోవడంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని, మహిళా రైతు స్పృహ కోల్పోయిందని తెలిపారు.ఆరుగాలం కష్టపడి పండించిన మిర్చి రైతులకు క్వింటాకు కనీసం రూ.30 వేలు ధర పలికేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో కాసర్ల రాంరెడ్డి, సోమ రాంమూర్తి, హంసారెడ్డి, పీరయ్య, ఎల్లయ్య పాల్గొన్నారు.



మార్కెట్ కార్యదర్శితో ధరలపై చర్చిస్తున్నరైతు సంఘం ప్రతినిధులు

### మార్కెట్లో స్పృహ కోల్పోయిన మహిళా రైతు

ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ సోమవారం భూపాలపల్లి జిల్లా ఘన్‌పూర్ మండలం, చిల్పూరు గ్రామానికి చెందిన 55ఏళ్ల చిర్ర రమణక్క 11 బస్తాల మిర్చిని అమ్మకానికి తీసుకువచ్చింది. ఉదయం 9 గంటల ప్రాంతంలో కళ్లు తిరిగి స్పృహ కోల్పోయింది. వెంటనే ఉన్న రైతులు మార్కెట్ అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో అంబులెన్స్ పిలిపించి చికిత్స కోసం ఎంజీఎం తరలించారు.

చికిత్స అనంతరం డిశ్చార్జి అయిన స్వగ్రామానికి వెళ్లినట్టు అధికారులు తెలిపారు.

# పోలీసు అభ్యర్థులకు ఫిట్‌నెస్ చెకప్ : డీఎంహెచ్‌వో

వరంగల్ కలెక్టరేట్, ఫిబ్రవరి 5: ప్రభుత్వ ఆస్పత్రుల్లో పోలీసు రిక్రూట్‌మెంట్ అభ్యర్థులకు కలెక్టర్ ఆదేశాల మేరకు ఫిట్‌నెస్ చెకప్ కార్యక్రమం నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు చేసినట్టు డీఎంహెచ్‌వో డాక్టర్ కె.వెంకటరమణ అన్నారు. సోమవారం రీజినల్ కంటి ఆస్పత్రి, ఎంజీఎం ఆస్పత్రి, సూపరింటెండెంట్లతో సంప్రదించి ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. ఎంజీఎం కంటి ఆస్పత్రుల్లో నిర్వహిస్తున్న వైద్యపరీక్షల పనితీరును పరిశీలించారు. కార్యక్రమంలో ఎంజీఎం సూపరింటెండెంట్ డాక్టర్ వి. చంద్రశేఖర్, రీజినల్ కంటి ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ గిరిధర్, వైద్య అధికారులు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.



కంటి ఆస్పత్రిలో ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న డీఎంహెచ్‌వో, అధికారులు



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ఆర్‌పీఎఫ్ ఎస్సై వెంకటేష్

## 'మెరుగైన సేవలందిస్తున్నరైల్వే వ్యవస్థ'

గిర్మాజీపేట, ఫిబ్రవరి 5: అందుబాటు చార్జీలతో ప్రజలకు సేవలందిస్తూ, ప్రపంచంలో మెరుగైన పెద్ద ప్రజారవాణా వ్యవస్థ భారత్ రైల్వే అని వరంగల్ ఆర్‌పీఎఫ్ సీఐ జి.వెంకటేష్ అన్నారు. రైళ్లపై రాళ్లు విసరడం చట్టరీత్యానేరమని, పైగా క్రిమినల్ కేసులను ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. సోమవారం లేబర్ కాలనీ, ధర్మారం వద్ద పట్టాల వెంబడి ఉన్న ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాలల్లో వరంగల్ ఆర్‌పీఎఫ్ విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ సందర్భంగా వరంగల్ ఆర్‌పీఎఫ్ ఎస్సై జి.వెంకటేష్ మాట్లాడుతూ రైళ్లపై రాళ్లు వేయడం భారత రైల్వే చట్టం ప్రకారం తీవ్రమైన నేరమన్నారు. పట్టాల వెంబడి నడుచుకుంటూ వెళ్లే సందర్భాల్లో కొందరు విద్యార్థులు, యువకులు రైళ్లపై రాళ్లు విసురుతుంటారన్నారు. ఈ రాళ్లు తగిలి రైల్లో కిటికీల వద్ద కూర్చున్న ప్రయాణికులు గాయపడుతున్న సంఘటనలు ఉన్నాయన్నారు. కొందరు పట్టాలు దాటుతు ప్రమాదవశాత్తు రైలు ఢీకొని మృత్యువాత పడుతున్నట్టు ఆందోళన వ్యక్తంచేశారు.

# కార్మికుల సమ్మెను విజయవంతం చేయాలి : ఏఐటీయూసీ

ఖిలావరంగల్, ఫిబ్రవరి 5: బీజేపీ అవలంబిస్తున్న విధానాలకు వ్యతిరేకంగా ఈనెల 16న, దేశ వ్యాప్తంగా చేపట్టనున్న కార్మిక సమ్మె, గ్రామీణ బంద్‌ను విజయవంతం చేయాలని ఏఐటీయూసీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గన్నారపు రమేష్ అన్నారు. సోమవారం శివనగర్‌లోని తమ్మె రభవన్‌లో వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదేళ్లలో బీజేపీ అవలంబించిన విధానాలతో ప్రభుత్వరంగం మొత్తం ధ్వంసమైందని ఆరోపించారు. కార్మికుల సమస్యల పరిష్కారానికి ఈ నెల 8న, డీసెంట్ ఫంక్షన్ హాల్‌లో ఆల్ ట్రేడ్ యూనియన్ ఆధ్వర్యంలో జరుగే సదసుస్సకు జిల్లా కార్మిక వర్గం విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ వరంగల్ జి ల్లా అధ్యక్షుడు కందిక చెన్నాకేశవులు, జిల్లా ఆఫీస్ బేరర్స్ గుండే బద్రీ, ఎమ్డీ యాకూబ్, మియాపురం గోవర్ధనాచారి, సుమలత, యాకోబ్, వెంకటాద్రిరాజు పాల్గొన్నారు.

● ఈనెల 16న, దేశవ్యాప్త సమ్మెను ఆశావర్కర్‌లు విజయవంతం చేయాలని సీఐటీయూ రాష్ట్రనాయకురాలు కాసు మాధవి, సీఐటీయూ జిల్లా కార్యదర్శి ముక్కెర రామస్వామిలు పిలుపు నిచ్చారు. సోమవారం 37వ, డివిజన్ తూర్పుకోటలో ఆశా వర్కర్స్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చాలిచాలని వేతనాలతో ఆశా వర్కర్స్ పనిచేస్తున్నారన్నారు. కార్యక్రమంలో ఉషా, సుజాత, సృజన, కవిత, రమాదేవి, ఉమా, కళ్యాణి, వందన, పాల్గొన్నారు.



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఏఐటీయూసీ నాయకులు

# భవ్య మృతికి కారకులను శిక్షించాలి

### బుధరావుపేటలో విద్యార్థిని మృతదేహంతో తల్లిదండ్రుల రాస్తారోకో

ఖానాపురం, ఫిబ్రవరి 5: వరంగల్ జిల్లా ఖానాపురం మండలంలోని బుధరావుపేట గ్రామానికి చెందిన కోడి కృష్ణ-లలిత దంపతుల కూతురు భవ్య(13) యాదాద్రి భువనగిరి జిల్లాలోని ఎస్సీ హాస్టల్‌లో 10వ తరగతి చదువుతూ హాస్టల్‌లో శనివారం ఆత్మహత్యకు పాల్పడిన విషయం విదితమే. భవ్య మృతదేహాన్ని ఆదివారం రాత్రి స్వగ్రామం బుధరావుపేటకు తీసుకువచ్చి సోమవారం అంత్యక్రియలు నిర్వహించారు. అంతిమ యాత్రలో కుటుంబ సభ్యులు, బంధువులు జాతీయ రహదారిపై రాస్తారోకో చేపట్టారు. దీంతో అరగంట సేపు ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. భవ్య మృతిపై తమకు అనుమానాలు ఉన్నాయని, హత్య చేసి ఆత్మహత్యగా చిత్రీకరిస్తున్నారని బంధువులు ఆరోపించారు. కాంగ్రెస్ నాయకులు భవ్య అనారోగ్యంతో మృతి చెందిందని సోషల్ మీడియాలో పోస్టులు పెట్టడంపై కుటుంబ సభ్యులు అభ్యంతరం వ్యక్తం చేశారు. దీంతో జాతీయ రహదారిపై ట్రాఫిక్ నిలిచిపోవడంతో సంఘటన స్థలానికి చేరుకున్న ఎస్సై మాధవ్‌గౌడ్ బాధిత కుటుంబ సభ్యులతో మాట్లాడి న్యాయం చేస్తామని తెలపడంతో ధర్నాను విరమించి భవ్య మృతదేహాన్ని అంత్యక్రియలకు తరలించారు.

#### ప్రభుత్వమే బాధ్యత వహించాలి: పెద్ది

భవ్య, వైష్ణవిల మరణాలకు ప్రభుత్వమే బాధ్యత వహించాలని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం భవ్య మృతదేహానికి సుదర్శన్‌రెడ్డితోపాటు ఎంపీపీ వేములపల్లి ప్రకాశ్‌రావు, స్థానిక బీఆర్ఎస్ నాయకులు నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ తల్లిదండ్రుల అనుమతి లేకుండా మృతదేహాలను మార్చురీకి తరలించడం, సంఘటన స్థలాన్ని పూర్తిగా పోలీసుల ఆధీనంలోకి తీసుకోవడం, ఇప్పటికీ స్పష్టమైన కేసు నమోదు చేయకపోవడంపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయన్నారు. బాధిత కుటుంబానికి రూ.10లక్షల ఎక్స్‌గ్రేషియాను ప్రకటించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మాజీ ఏఎంసీ ఛైర్మన్ బత్తిని శ్రీనివాస్‌గౌడ్, బీజీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు వెంకటనర్సయ్య, మాజీ సర్పంచ్ కాస ప్రవీణ్‌కుమార్, మౌలాన, మల్యాల మధు, నాగరాజు పాల్గొన్నారు.



భవ్య మృతదేహంతో రాస్తారోకో చేస్తున్న కుటుంబ సభ్యులు, గ్రామస్తులు



ప్రజావాణిలో వినతులు స్వీకరిస్తున్న కమిషనర్

# క్షేత్రస్థాయిలో పరిశీలించండి.. తక్షణమే పరిష్కరించండి

### ప్రజావాణి కొచ్చే ఫిర్యాదులపై అధికారులకు కమిషనర్ రిజ్వాన్‌బాషా ఆదేశం

జీడబ్ల్యూఎంసీ(హనుమకొండ సిటీ), ఫిబ్రవరి 5: ప్రజావాణి వినతులను స్వీకరించిన తక్షణమే క్షేత్రస్థాయిలో పరిశీలించి సమస్యలను పరిష్కరించాలని వరంగల్ మహానగర పాలక సంస్థ అధికారులను కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషా ఆదేశించారు. సోమవారం హనుమకొండలోని బల్దియా ప్రధాన కార్యాలయంలో జరిగిన ప్రజావాణిలో ఫిర్యాదులను స్వీకరించిన కమిషనర్ సమీక్ష నిర్వహించారు. ప్రజలు అందజేసిన ఫిర్యాదులపై దృష్టి పెట్టాలని, సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి చర్యలు తీసుకోవాలన్నారు. చిన్నచిన్న సమస్యలను పెండింగ్‌లో పెట్టడం సరికాదని, టౌన్ ప్లానింగ్ విభాగానికి సంబంధించిన ఫిర్యాదులు అధికంగా ఉంటున్నాయన్నారు. అదే విధంగా తాగునీటి సమస్యలపై కూడా అధికంగా వినతులు వస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ క్రమంలో అధికారులు స్పందించాలన్నారు. వేసవి క్రమంలో తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలన్నారు.

#### ప్రజావాణికొచ్చిన ఫిర్యాదుల్లో కొన్ని..

- వరంగల్ దేశాయిపేట అంబేడ్కర్ వీధిలో శిథిలావస్థకు చేరి ఖాళీగా ఉన్న ఇళ్ల నుంచి పాములు వస్తున్నట్లు స్థానికులు రాజ్‌కుమార్, ఎల్లస్వామి, శ్రీనివాస్ తదితరులు ఫిర్యాదు చేశారు.
- పైడిపల్ ఆర్ఎస్ నగర్ రోడ్డు ప్రమాదాలకు నిలయంగా మారిందని స్థానికులు సురేశ్, యశోద, రమేశ్, జమాల్ తదితరులు ఫిర్యాదు చేశారు.
- వరంగల్ లక్ష్మీపురానికి చెందిన సిలువేరు ప్రేమ్‌కుమార్ ఇళ్ల కోసం విన్నవించారు. రోడ్డు విస్తరణలో భాగంగా అంతకు ముందున్న తన ఇంటిని కూల్చివేశారని, నష్టపరిహారంగా స్థలం కానీ ఇల్లు కానీ కేటాయించలేదన్నారు.

## జాతీయ స్థాయి సైక్లింగ్ పోటీలకు విద్యార్థుల ఎంపిక



పోటీలకు ఎంపికైన విద్యార్థులు

పోచమ్మమైదాన్, ఫిబ్రవరి 5: జాతీయ స్థాయి సైక్లింగ్ పోటీలకు దేశాయిపేట ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ఎస్.అరవింద్, ఎస్.మన్మిత ఎంపికైనట్లు పాఠశాల పీఈటీ కన్నెబోయిన నిషాంత్ తెలిపారు. దేశాయిపేట ప్రభుత్వ పాఠశాలలో సోమవారం జాతీయ పోటీలకు ఎంపికైన విద్యార్థులను పాఠశాల ఉపాధ్యాయ బృందం అభి నందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో మేడ్చల్ జిల్లాలో జరిగిన 67వ రాష్ట్ర స్థాయి సైక్లింగ్ పోటీలలో తమ విద్యార్థులు ప్రతిభ కనబర్చి, అరవింద్ మొదటి స్థానం, మన్మిత ద్వితీయ స్థానం సాధించినట్లు వెల్లడించారు. 8 నుంచి 12వ తేది జార్ఖండ్ రాష్ట్రంలోని రాంచీలో జరిగే జాతీయస్థాయి పోటీలలో పాల్గొననున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మధుసూదన్ రెడ్డి పాల్గొన్నారు.

## వాకర్స్ ఇంటర్నేషనల్ జోనల్ కమిటీ ఎన్నిక



కన్నయ్య




నవీన్ రెడ్డి

శంభునిపేట, ఫిబ్రవరి 5: వాకర్స్ ఇంటర్నేషనల్ 303 సెక్టార్‌లో 19జిల్లాలకు సంబంధించి జోనల్ ఛైర్మన్‌గా శంభునిపేట ప్రాంతానికి చెందిన పోశాల కన్నయ్య, బోర్డ్ ఆఫ్ డైరెక్టర్‌గా కొండ్రెడ్డి నవీన్‌రెడ్డిలు నియమితులయ్యారు. హన్మకొండలోని నేరెళ్ల వేణుమాధవ్ ప్రాంగణంలో ఆదివారం వాకర్స్ ఇంటర్నేషనల్ గవర్నర్‌చే ప్రమాణస్వీకారం చేశారు.వీరు రంగశాయిపేట వాగ్బాట యోగా, వాకర్స్ అసోసి యేషన్‌లో కార్యవర్గ సభ్యులుగా కొనసాగుతున్నారు. కాగా తమ సంఘంలోని ఇద్దరు సభ్యులకు కీలక పదవులు లభించడంపై సంఘం సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.

## బాలికపై అత్యాచారం కేసులో నిందితుడికి 20ఏళ్ల జైలు

వరంగల్ లీగల్, ఫిబ్రవరి 5: బాలికను నమ్మించి కిడ్నాప్ చేసి, అత్యాచారానికి పాల్పడిన కేసులో నిందితుడికి 20 సంవత్సరాల జైలుశిక్ష, రూ. 20వేల జరిమానా విధిస్తూ హనుమకొండ మొదటి అదనపు జిల్లా సెషన్స్ జడ్జి, పోక్సో కోర్టు ప్రత్యేక న్యాయమూర్తి సోమవారం తీర్పు వెల్లడించారు. 2019లో జరిగిన ఈ ఘటన, కేసు వివరాలివీ.. వర్ధన్నపేట మండలం అంబేద్కర్‌నగర్‌కు చెందిన మినుముల అఖిల్ ఐనవోలు మండలానికి చెందిన ఓ 9వ తరగతి బాలికను పాఠశాలకు వెళ్లి తరుచూ కలవడంతో పాటు పెళ్లిచేసుకుంటానని నమ్మించాడు. ఈ క్రమంలో 2019 ఏప్రిల్ 10న సాయంత్రం 6 గంటలకు పాఠశాల నుంచి వస్తున్న ఆ బాలికను బలవంతంగా తీసుకెళ్లి అత్యాచారం చేశాడు. మరుసటి రోజు ఆ బాలికపై అత్యాచారం జరిగిందని పోలీసులు ఫిర్యాదు అందింది. కిడ్నాప్ చేసి అత్యాచారానికి పాల్పడిన వ్యక్తిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని ఆ ఫిర్యాదులో పేర్కొన్నారు. దీంతో పోలీసులు నిందితుడిపై పోక్సో చట్టం, కిడ్నాప్, అత్యాచారం కేసు నమోదు చేసి కోర్టులో చార్జ్‌షీటు దాఖలు చేశారు. కేసు విచారణలో నిందితుడిపై నేరం రుజువు కావడంతో అతడికి 20ఏళ్ల జైలుశిక్ష, రూ. 20వేల జరిమానా విధిస్తూ న్యాయమూర్తి సోమవారం తీర్పు చెప్పారు. కోర్టు పీసీ సీహెచ్.రాజు సాక్షులను ప్రవేశపెట్టగా, భరోసా లీగల్ ఆఫీసర్ నీరజ కేసులో సహకరించారు. అలాగే బాధితురాలికి నష్టపరిహారం కింద ప్రభుత్వం తరపున నెలరోజుల్లో రూ.4లక్షలు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌కు ఆదేశాలిచ్చారు.


**WANTED**

★ హన్మకొండ, హంటర్ రోడ్‌లో గల ఇంటియందు రెండున్నర సంవత్సరాల బాబుని చూసుకోవడానికి 20–30 సం॥ వయస్సు గల స్త్రీ కావలెను. Quali : 10th అపైన. సెల్ : 8790568472, 9949458605

AJW-177879

**FUNCTION HALL FOR SALE**

★ కాజీపేట, విష్ణుపురిలో గల 490 చ॥గ॥లలోని నిర్మించబడిన మంచి రన్నింగ్ కండీషన్‌లో ఉన్న మిని ఫంక్షన్ హాల్ అవసర నిమిత్తం అతి తక్కువ ధరలో అమ్మబడును. సంప్ర॥ 8106016221

AJW-177881

**WANTED TEACHERS**

★ Wanted Teachers to Teach Nursery to X Class, All Subjects, Office Staff, Aayas, Driver & Attenders. Cont : Thushara High School, Circuit House Raod, HNK. Cell : 9393072377

AJW-177876

**PLOT FOR SALE**

★ చింతగట్టులో న్యూ కూడా ప్లాట్స్ అమ్మబడును, తక్షణమే ఇల్లు కట్టుకునే స్థలం 100% CC రోడ్డు, వాటర్, కరెంట్, డ్రైనేజి నిర్మాణం జరిగింది. సంప్ర॥ టి. రవి – 9533398666

AJW-177943

**సెక్యూరిటీ గార్డ్స్ & సూపర్‌వైజర్స్ కావలెను**

★ హన్మకొండ, వరంగల్ లోకల్‌లో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ (స్త్రీ/పు॥) మరియు సూపర్‌వైజర్స్ కావలెను. జీతం : 12,000/- – 16,000/- సంప్ర॥ 9000463426

AJW-177949

**PLOTS FOR SALE**

★ ఫెస్టివల్ ఆఫర్ – ధర్మసాగర్ రింగ్ రోడ్డు సమీపంలో KUDA ప్లాట్లు (1st 10 ప్లాట్ లకు 10 Grs. Gold Free), జనగాం, రాఘునాథపల్లిలో DTCP ప్లాట్లు అతి తక్కువ ధరకే అమ్మబడును. సంప్ర॥ 9573735007

AJW-13089

**WANTED HOSPITAL STAFF**

★ GNM నర్సులు, LAB Technicians అనుభవం గల వారు మరియు ఆయమ్మలు కావలెను. సంప్ర॥ గార్డియన్ హాస్పిటల్, ములుగు "X" రోడ్, వరంగల్. 12 to 12 pm.

AJW-0343

**BUSINESS OFFER**

★ Sri Avani Eco-life Pvt. Ltd. తక్కువ పెట్టుబడితో వ్యాపారాన్ని ప్రారంభించండి. ప్లాస్టిక్ కవర్లకు బదులుగా బయో డిగ్రేడబుల్ కవర్లను మార్కెటింగ్ చేయుటకు మండలాల వారిగా డీలర్లు కావలెను. Ph : 9493786468 / 6301041696.

AJH-13362

**ప్రకటనల కొరకు సంప్రదించండి**

హన్మకొండ
9985400013
8978510273
8341725534
వరంగల్
9985406505
9985406150
జనగామ
9866431354
మహబూబాబాద్
9849814336
భూపాలపల్లి
9985401232
తొర్రూర్
9985408003
పరకాల
9985411677
నర్సంపేట
9985418040

**పాఠకులకు ముఖ్య గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.

మేనేజర్ - ఏడివిటి



# వరంగల్ రూరల్



## నల్లబెల్లి పల్లె ప్రకృతి వనానికి నిప్పుపెట్టిన గుర్తు తెలియని వ్యక్తులు

నల్లబెల్లి, ఫిబ్రవరి 5: మండల కేంద్రంలోని పల్లె ప్రకృతి వనానికి గుర్తు తెలియని వ్యక్తులు నిప్పు పెట్టారని పంచాయతీ కార్యదర్శి ధర్మేందర్ సోమవారం నల్లబెల్లి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. అనంతరం పంచాయతీ కార్యదర్శి మాట్లాడుతూ.. నల్లబెల్లి పల్లె ప్రకృతి వనానికి ఆదివారం రోజున గుర్తు తెలియని వ్యక్తులు నిప్పంటించారన్నారు. దీంతో పల్లె ప్రకృతి వనం సగానికి పైగా కాలిపోయిందన్నారు. స్థానిక పోలీసులు విచారణ చేపట్టి వనానికి నిప్పు పెట్టిన వ్యక్తులను గుర్తించి చట్ట పరమైన చర్యలు తీసుకోవాలన్నారు.



కాలిపోయిన పల్లె ప్రకృతి వనం



లహరి బస్సులను ప్రారంభిస్తున్న మంత్రులు పొన్నం ప్రభాకర్, సీతక్క

## 'లహరి' బస్సులను ప్రారంభించిన మంత్రులు

### హనుమకొండ- వైజాగ్ మార్గంలో అందుబాటులోకి..

ములుగు, ఫిబ్రవరి 5: ఆర్టీసీ సంస్థ నూతనంగా కొనుగోలు చేసిన నాలుగు 'లహరి' నాన్ ఏసీ స్లీపర్ కమ్ సీటర్ బస్సులను రాష్ట్ర రవాణ శాఖామంత్రి పొన్నం ప్రభాకర్, పంచాయతీరాజ్, గ్రామీ ణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క సోమవారం ప్రారంభించారు. మేడారంలోని తాత్కాలిక బస్టాండు వద్ద వీటికి జెండా ఊపారు. డ్రైవర్లను మంత్రి పొన్నం అభినందించారు. వరంగల్-2 డిపో పరిధిలో హనుమకొండ- విశాఖపట్నం రూట్‌లో ఈ బస్సులు నడిపించనున్నారు. ప్రతీరోజు సాయంత్రం 3 గంటలు, 5 గంటలకు బస్సులు బయలుదేరుతాయని డిపో మేనేజర్ జి.సురేష్ తెలిపారు. 48సీట్ల సామర్థ్యం కలిగిన ఈ బస్సులలో 33 సీటింగ్ సీట్లు, 15స్లీపర్ బెర్త్‌లు ఉంటాయని తెలిపా రు. సీసీ కెమెరా, టైమర్ సదుపాయం కల్పించామని చెప్పారు. ఆన్‌లైన్ ద్వారా టికెట్లు బుక్ చేసుకోవచ్చని, బస్టాండులోని కౌంటర్‌లో కూడా టికెట్ తీసుకునే వీలుందన్నారు. ఈ బస్సులు ములుగు, ఏటూరునాగారం, మంగపేట, మణుగూరు మీదుగా విశాఖపట్నం వెళ్తాయని వివరించారు. ఈ అధునాతన బస్సులలో 556కిలోమీటర్ల దూరం ప్రయాణం సౌకర్యవంతంగా ఉంటుందని తెలిపారు. ఖచ్చితమైన సమయానికి గమ్యస్థానానికి చేర్చడం జరుగుతుందన్నారు.

## ఎదురుపిల్ల పండుగ వాల్‌పోస్టర్ ఆవిష్కరణ



వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న మంత్రులు

ములుగు కలెక్టరేట్, ఫిబ్రవరి 5: ములుగులోని గట్టమ్మతల్లి దేవాలయం వద్ద నాయకపోడ్‌లు, పూజారులు నిర్వహించనున్న ఎదురుపిల్ల పండుగ వాల్ పోస్టర్‌ను రాష్ట్ర రోడ్డు రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీ ణాభివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమశాఖ మంత్రి ధనసరి సీతక్కలు అధికారులతో కలిసి ఆవిష్కరించారు. గట్టమ్మతల్లిని దర్శించుకుని సోమవారం మంత్రులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ మొదటి మొక్కుల తల్లి గట్టమ్మకు పూజలు నిర్వహి స్తున్న పూజారులు, ఆదివాసీ నాయకపోడ్‌లకు రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని అన్నారు. 14న జరిగే ఎదురుపిల్ల పండుగకు అన్ని సౌకర్యాలు కల్పించేందుకు జిల్లా యంత్రాంగం చర్యలు తీసుకుంటుందని అన్నారు. కార్యక్రమంలో కలెక్టర్ ఇలా త్రిపాఠి, అదనపు కలెక్టర్ శ్రీజ, ఎస్పీ శబరీశ్, అధికారులతోపాటు పూజారులు కొత్త సదయ్య, లక్ష్మయ్య, సురేందర్, చిర్ర రాజేందర్, రాజేష్, అరిగెల సుమతి, సరోజన, నిర్మల పాల్గొన్నారు.

## జాతర పరిసరాల్లో ఆక్టోపస్ తనిఖీలు

మేడారం, ఫిబ్రవరి 5 : మేడారం జాతర పరిసరాల్లో ఆక్టోపస్(టెర్రరిస్ట్) నిరోధక, నిఘా పోలీస్ విభాగం సోమవారం తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆక్టోపస్ ఏస్పీ చెబ్రోలు లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ఆసియా ఖండంలోనే పెద్దదైన మేడారం మహా జాతరకు టెర్రరిస్టుల ప్రమాదం ఉందనే సర్వేలు సోమవారం నిర్వహించామని తెలిపారు. మేడారం మహా జాతరలకు కోటిన్నరకు పైగా భక్తులు తరలివస్తారని అధికారుల అంచనాలతో సర్వేలు నిర్వహించడం జరిగిందని తెలిపారు.

# భవ్య మృతికి కారకులను శిక్షించాలి

### బుధరావుపేటలో విద్యార్థి మృతదేహంతో తల్లిదండ్రుల రాస్తారోకో

ఖానాపురం, ఫిబ్రవరి 5: వరంగల్ జిల్లా ఖానాపురం మండలంలోని బుధరావుపేట గ్రామానికి చెందిన కోడి కృష్ణ-లలిత దంపతుల కూతురు భవ్య(13) యాదాద్రి భువనగిరి జిల్లాలోని ఎస్సీ హాస్టల్‌లో 10వ తరగతి చదువుతూ హాస్టల్‌లో శనివారం ఆత్మహత్యకు పాల్పడిన విషయం విదితమే. భవ్య మృతదేహాన్ని ఆదివారం రాత్రి స్వగ్రామం బుధరావుపేటకు తీసుకువచ్చి సోమవారం అంత్యక్రియలు నిర్వహించారు. అంతిమయాత్రలో కుటుంబ సభ్యులు, బంధువులు జాతీయ రహదారిపై రాస్తారోకో చేపట్టారు. దీంతో అరగంట సేపు ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. భవ్య మృతిపై తమకు అనుమానాలు ఉన్నాయని, హత్య చేసి ఆత్మహత్యగా చిత్రీకరిస్తున్నారని బంధువులు ఆరోపించారు. కాంగ్రెస్ నాయకులు భవ్య అనారోగ్యంతో మృతి చెందిందని సోషల్ మీడియాలో పోస్టులు పెట్టడంపై కుటుంబ సభ్యులు అభ్యంతరం వ్యక్తం చేశారు. దీంతో జాతీయ రహదారిపై ట్రాఫిక్ నిలిచిపోవడంతో సంఘటన స్థలానికి చేరుకున్న ఎస్సై మాధవ్‌గౌడ్ బాధిత కుటుంబ సభ్యులతో మాట్లాడి న్యాయం చేస్తామని తెలపడంతో ధర్నాను విరమించి భవ్య మృతదేహాన్ని అంత్యక్రియలకు తరలించారు.



బుధరావుపేటలో జాతీయ రహదారిపై భవ్య మృతదేహంతో రాస్తారోకో చేస్తున్న కుటుంబ సభ్యులు, గ్రామస్తులు

### విద్యార్థుల మరణాలకు ప్రభుత్వమే బాధ్యత వహించాలి: పెద్ది

భవ్య, వైష్ణవిల మరణాలకు ప్రభుత్వమే బాధ్యతవహించాలని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం భవ్య మృతదేహానికి సుదర్శనర్‌రెడ్డితోపాటు ఎంపీపీ వేములపల్లి ప్రకాశ్‌రావు, స్థానిక బీఆర్‌ఎస్ నాయకులు నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ తల్లిదండ్రుల అనుమతి లేకుండా మృతదేహాలను మార్చురీకి తరలించడం, సంఘటన స్థలాన్ని పూర్తిగా పోలీసుల ఆధీనంలోకి తీసుకోవడం, ఇప్పటికీ స్పష్టమైన కేసునమోదు చేయకపోవడంపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయన్నారు. బాధిత కుటుంబానికి రూ.10లక్షల ఎక్స్‌గ్రేషియాను ప్రకటించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మాజీ ఏఎంసీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్‌గౌడ్, బీజీఆర్‌ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు వెంకటనర్సయ్య, మాజీ సర్పంచ్ కాస ప్రవీణ్‌కుమార్, మౌలాన, మల్యాల మధు, నాగరాజు పాల్గొన్నారు.



భవ్య మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న పెద్ది సుదర్శన్‌రెడ్డి

# 'ఉపాధి' కూలీల సమీకరణ పెంచాలి: కలెక్టర్

వరంగల్ కలెక్టరేట్, ఫిబ్రవరి 5: జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కూలీల సమీకరణ పెంచాలని కలెక్టర్ పి.ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో ఈజీఎస్, ఎన్ఆర్, ఏపీవోలు, ఎంపీడీవోలు సిబ్బందితో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని క్షేత్ర స్థాయిలో పకడ్బందీగా అమలు చేయడానికి సంబంధిత అధికారులు కృషి చేయాలన్నారు. మండలాల వారీగా కూలీల ఏర్పాటు పనులు చేయుటకు డీఆర్‌డీఏ ఆధ్వర్యంలో రివ్యూ నిర్వహించి చర్యలు తీసుకోవాలన్నారు. వచ్చే సమావేశానికి ఈజీఎస్ కార్యక్రమాల్లో లోటుపాట్లను సరిదిద్దుకొని అన్ని అంశాలపై పురోగతి కనబడాలని స్వచ్ఛ భారత్ మిషన్‌లో భాగంగా వ్యక్తి గత మరుగుదొడ్లు ఏజెన్సీ ద్వారా ఎన్‌ఆర్ ఈజీఎస్ ద్వారా నిర్మించుకున్న వారి వివరాలను యాప్‌లో అప్‌లోడ్ చేయాలన్నారు. నర్సరీ కార్యకలాపాలపై ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు. ఈజీఎస్ పారా మీటర్లు వంద రోజులు పూర్తి చేయాలన్నారు. కార్యక్ర మంలో అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, డీఆర్‌డీవో పీడీ సంపత్‌రావు, జడ్పీ సీఈవో రాంరెడ్డి, డీపీవో కల్పన, ఏపీవోలు,ఈసీలు, ఎంపీడీవోలు పాల్గొన్నారు.



ఉపాధి పథకంపై అధికారులతో సమావేశం నిర్వహిస్తున్న కలెక్టర్

### నర్సంపేట ఆస్పత్రిలో వసతులు కల్పించాలి..

నర్సంపేటలో జిల్లా ఆస్పత్రి వైద్య కళాశాల నిర్వహణకు మౌలిక వసతులు సమకూర్చాలని మెడికల్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్ డైరెక్టర్ విమలథామస్ అన్నారు. సోమవారం కలెక్టర్ పి.ప్రావీణ్యతో కలిసి అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. నర్సంపేటలో పనుల పురోగతిని క్షేత్రస్థాయిలో పరిశీలించిన ఆమె అనంతరం అధికారులతో సమీక్షించారు. 250 పడకలతో నిర్మాణంలో ఉన్న జిల్లా ఆస్పత్రి తాత్కాలికంగా మెడికల్ కళాశాల నిర్వహణకు మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేసి ఏప్రిల్‌నెలలో తరగతులు ఆస్పత్రి ప్రారంభించేలా చర్యలు తీసుకో వాలని సూచించారు. కార్యక్రమంలో ఆర్‌డీవో కృష్ణవే ణి, వైద్య సేవల అభివృద్ధి సంస్థ ఎస్ఈ దేవేందర్ కుమార్, డీఈ రాజశేఖర్, కళాశాల ప్రిన్సిపాల్ కిషన్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

• బీజేపీ నేత, మాజీ ఎమ్మెల్యే తక్కళ్లపల్లి రాజేశ్వర్‌రావు



బీజేపీ కార్యాలయంలో మాట్లాడుతున్న బీజేపీ నేత మాజీ మేయర్ రాజేశ్వర్‌రావు

నర్సంపేట, ఫిబ్రవరి 5 : కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి, వారిని చైతన్యవంతులను చేయాలని బీజేపీ నేత, మాజీ మేయర్, మాజీ ఎమ్మెల్యే తక్కళ్లపల్లి రాజేశ్వరావు పార్టీ నాయకులు, కార్యకర్తలకు పిలుపు నిచ్చారు. పట్టణంలోని బీజేపీ కార్యాలయంలో సోమవారం పల్లెకు పోదాం మోదీ పథకాలను వివరిద్దాం (గావ్‌చలో అభియాన్) కార్యక్రమంలో భాగంగా సమావేశాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ గత పదేళ్ళ కాలంలో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను గ్రామ స్థాయిలో ప్రతీ ఇంటికి వెళ్ళి వివరించడంతో పాటు కేంద్ర పథకాలు అందుతున్నాయో లేదో తెలుసుకోవాలని అన్నారు. మహిళలు, యువకులు. రైతులు, పేదల సంక్షేమానికి ప్రధాని నరేంద్రమోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తుందన్నారు. ఈ సందర్భంగా గావ్ చలో అభియాన్ కరపత్రాలను పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఆవిష్కరించారు. కార్యక్రమంలో బీజేపీ నాయకుడు వల్లాల వెంకటరమణ, తిలోక్, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు కంభంపాటి ప్రతాప్, బీజేపీ యువనాయకుడు గోగుల రాణాప్రతాప్ రెడ్డి, నియోజకవర్గ కన్వీనర్ వడ్డెపల్లి నర్సింహరాములు, పట్టణ అధ్యక్షుడు బాల్నెజగన్, తగుళ్ల అశోక్‌గౌడ్, నాయకులు పంజాల రాము, కూనమల్ల పృథ్వీరాజ్, వనపర్తి మల్లయ్య. శీలం సత్యనారాయణగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి చెకుముకికి మంగళవారిపేట విద్యార్థులు



విద్యార్థులను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

ఖానాపురం, ఫిబ్రవరి 5: మండలంలోని మంగళవారిపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన మాలోతు కవిత, మాచర్ల అంకిత, ఆబోతు సుమలతలు రాష్ట్ర స్థాయి చెకుముకి పోటీలకు ఎంపికయ్యారు. కాగా సోమవారం పాఠశాలలో విద్యార్థులను అభినందించి బొకే అందజేశారు. ఈ నెల 9. 10, 11 తేదీల్లో జనగామలో రాష్ట్ర స్థాయి చెకుముకి పోటీల్లో పాల్గొనున్నట్లు పాఠశాల హెచ్‌ఎం మంజుల తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు కీర్య, రమేష్, రాజు, సుధాకర్ పాల్గొన్నారు.

## బాలికపై అత్యాచారం కేసులో నిందితుడికి 20ఏళ్ల జైలు

వరంగల్ లీగల్, ఫిబ్రవరి 5: బాలికను నమ్మించి కిడ్నాప్ చేసి, అత్యాచారానికి పాల్పడిన కేసులో నిందితుడికి 20 సంవత్సరాల జైలుశిక్ష, రూ.20వేల జరిమానా విధిస్తూ హనుమకొండ మొదటి అదనపు జిల్లా సెషన్స్ జడ్జి, పోక్సో కోర్టు ప్రత్యేక న్యాయమూర్తి సోమవారం తీర్పు వెల్లడించారు. 2019లో జరిగిన ఈ ఘటన, కేసు వివరాలివీ.. వర్ధన్నపేట మండలం అంబేద్కర్‌నగర్‌కు చెందిన మినుముల అఖిల్ ఐనవోలు మండలానికి చెందిన ఓ 9వ తరగతి బాలికను పాఠశాలకు వెళ్లి తరుచూ కలవడంతో పాటు పెళ్లిచేసుకుంటానని నమ్మించాడు. ఈ క్రమంలో 2019 ఏప్రిల్ 10న సాయంత్రం 6 గంటలకు పాఠశాల నుంచి వస్తున్న ఆ బాలికను బలవంతంగా తీసుకెళ్లి అత్యాచారం చేశాడు. మరుసటి రోజు ఆ బాలికపై అత్యాచారం జరిగిందని పోలీసులు ఫిర్యాదు అందింది. కిడ్నాప్ చేసి అత్యాచారానికి పాల్పడిన వ్యక్తిపై చట్ట రీత్యా చర్యలు తీసుకోవాలని ఆ ఫిర్యాదులో పేర్కొన్నారు.

దీంతో పోలీసులు నిందితుడిపై పోక్సో చట్టం, కిడ్నాప్, అత్యాచారం కేసు నమోదు చేసి కోర్టులో చార్జ్‌షీటు దాఖలు చేశారు. కేసు విచారణలో నిందితుడిపై నేరం రుజువు కావడంతో అతడికి 20ఏళ్ల జైలుశిక్ష, రూ. 20వేల జరిమానా విధిస్తూ న్యాయమూర్తి సోమవారం తీర్పు చెప్పారు. కోర్టు పీసీ సీహెచ్.రాజు సాక్షులను ప్రవేశపెట్టగా, భరోసా లీగల్ ఆఫీసర్ నీరజ కేసులో సహకరించారు. అలాగే బాధితురాలికి నష్టపరిహారం కింద ప్రభుత్వం తరఫున నెల రోజుల్లో రూ.4లక్షలు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌కు ఆదేశాలిచ్చారు.

## అంతరాలు లేని విద్య ప్రజల హక్కు



సమావేశంలో మాట్లాడుతున్న టీపీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి భోగేశ్వర్

పర్వతగిరి, ఫిబ్రవరి 5: అంతరాలు లేని విద్య ప్రజల హక్కు, ప్రభుత్వ బాధ్యత అని టీపీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కడారి భోగేశ్వర్ అన్నారు. సోమవారం మండలంలోని వివిధ గ్రామాల పాఠశాలలను సందర్శించి ఈ నెల 11, 12వ తేదీలలో ఖమ్మంలో జరిగే విద్యా, వైజ్ఞానిక మహాసభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసమాన సమాజంలో సమానత్వ విద్య, ఫాసిజమ్ బుద్ధిజీవుల పాత్ర, మహిళల స్థితిగతులు కర్తవ్యాలు, ప్రభుత్వ విధానాలు ఆర్థిక సంక్షోభం తదితర అంశాలపై ప్రొఫెసర్ హరగోపాల్, ప్రొఫెసర్ సి.కాసిం, బుర్ర రమేష్, ఏ.నరసింహారెడ్డి, చందన చక్రవర్తి, వేణుగోపాల్ తదితరులు ప్రసంగించను న్నట్లు తెలిపారు. సంఘం జిల్లా అధ్యక్షుడు జి.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డిప్యూటీసీఎం భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, ధనసరి సీతక్క, తుమ్మల నాగేశ్వర్‌రావు హాజరుకానున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనగాం జిల్లా పూర్వ ఉపాధ్యక్షుడు పి.సురేష్‌బాబు, మహిళా నాయకురాలు స్వర్ణలత, పర్వతగిరి మండల కార్యదర్శి కె.వెంకటరమణ, ఎ.సుభాషిణి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మహాసభల పోస్టర్లు ఆవిష్కరణ

దుగ్గొండి, ఫిబ్రవరి 5 : ఈ నెల 11, 12 తేదిలలో ఖమ్మంలో జరిగే టీపీటీఎఫ్ ద్వితీయ రాష్ట్ర విద్యా వైజ్ఞానిక మహా సభల పోస్టర్లను సోమవారం మండలంలోని తొగ ర్రాయి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మండల నోడల్ అధికారి వెంకటేశ్వర్లు ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా మండల టీపీటీఎఫ్ ప్రధాన కార్యదర్శి ఈదుల వీరస్వామి మాట్లాడుతూ విద్యా వైజ్ఞానిక మహా సభల ద్వారా ఉపాధ్యాయుల్లో చైతన్యం నింపడానికి, సామాజిక బాధ్యతలు గుర్తించుటకు సభలు దోహదపడతాయన్నారు. అధికసంఖ్యలో ఉపాధ్యాయులు పాల్గొనాల న్నారు. ఉపాధ్యాయులు సారయ్య గుర్మిత్‌కౌర్, ఐలయ్య, మల్లయ్య, పద్మశ్రీ, విష్ణువర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

ఖానాపురం, ఫిబ్రవరి 5: విద్యార్థులు క్రమశిక్షణతో విద్యనభ్యసించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఎస్సై బొంగు మాధవ్‌గౌడ్ అన్నారు. బుధరావుపేట ప్రభుత్వ మోడల్ పాఠశాలలో ఇంటర్ విద్యార్థులకు ఫ్రెషర్స్ అండ్ ఫేర్‌వెల్ డే వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా అయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి అకుంఠిత దీక్ష, దృఢ సంకల్పంతో ముందుకు వెళ్తే ఎన్ని ఒడిదొడుకులైన సమయస్ఫూర్తితో ఎదుర్కోగలరన్నారు. విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించి పాఠశాలకు, తల్లిదండ్రులకు పేరు ప్రతిష్టలు తీసుకురావాలన్నారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కార్యక్రమంలో హెచ్‌ఎం దామెర రాజేందర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## స్త్రీ, పురుష సమానత్వానికి లింగ వివక్ష అడ్డంకి

దుగ్గొండి, ఫిబ్రవరి 5 : లింగ వివక్షత స్త్రీ, పురుష సమానత్వానికి పెద్ద ఆటం కంగా తయారైందని జెం డర్ స్పెషలిస్టు రమాదేవి అన్నారు. మండలంలోని నాచినపల్లి గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో సోమవారం జిల్లా మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో విద్యార్థులకు బాల సభ అవగాహన కార్యక్రమం నిర్వహించా రు. ఆమె బాలబాలికల నిష్పత్తి ప్రకారం బేటీ బచావో బేటీపడావో పథకాన్ని బాలల హక్కుల కోసం ఏర్పాటు చేశారన్నారు. బాల్య వివాహాల చట్టం, హెల్ప్ లైన్ తదితర వాటిని రూపొందించారన్నారు. కార్యక్రమంలో స్థానిక ఉప కేంద్రం డాక్టర్ హుస్సేన్, ఇన్‌చార్జ్ హెచ్‌ఎం శ్రీనివాస్, ఉపాధ్యాయులు మాధవి, సుమలత, సుధీర్ కుమార్, మాధవరావు, కమలాదేవి, నాగరాజు, ప్రదీప్, అనురాధ, విద్యార్థులు పాల్గొన్నారు

## ల్యాబర్తి యువతికి డాక్టరేట్



డాక్టరేట్ పట్టాను అందుకుంటున్న వినిత

వర్ధన్నపేట రూరల్, ఫిబ్రవరి 5 : మండలంలోని ల్యాబర్తికి చెందిన బడితపురం పద్మ ఉపేందర్‌ల కుమార్తె బడితపురం వినిత సోమవారం డాక్టరేట్ అందుకున్నారు. హైదరాబాద్‌లోని చైతన్య డీమ్డ్ టూ బీ యూనివర్సిటీలో రసా యన శాస్త్ర విభాగంలో సింథసిస్ అండ్ బయోలాజికల్ డెరివేటివ్స్ అండ్ దెయిర్ మాలిక్యులర్ డాకింగ్ స్టడీస్ అనే అంశంపై ప్రొఫెసర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో పరిశోధన చేసింది. ఈ సందర్భంగా యూనివర్సిటీ చాన్సలర్ డాక్టర్ సీహెచ్.వి.పురుషోత్తమ్‌రెడ్డి, చీఫ్ అడ్మినేస్ట్రేటివ్ ఆఫీసర్ డాక్టర్ సాత్విక రెడ్డి వినితను అభినందించారు.

## సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలి

నర్సంపేట టౌన్, ఫిబ్రవరి 5 : దేశంలో బీజేపీ మతత్వ, కార్పొరేట్ విధానాలను నిరసిస్తూ దేశ వ్యాప్తంగా ఈ నెల 16న నిర్వహించతలపెట్టిన సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని న్యూడెమోక్రసీ డివిజన్ కార్యదర్శి ఎలకంటి రాజేందర్ పిలుపునిచ్చారు. సోమవారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో సమ్మెను విజయవంతం చేయాలని కోరుతూ ముద్రించిన వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో న్యూడెమోక్రసీ నాయకులు మల్లన్న, సాంబన్న, రాజు, రవి, వెంకట్ పాల్గొన్నారు.

## ఆలయ నిర్మాణానికి విరాళం



విరాళం అందిస్తున్న దాతలు

పర్వతగిరి, ఫిబ్రవరి 5 : మండలంలోని వడ్లకొండలో రంగనాయకస్వామి గుట్ట ప్రాంగణంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీసీతారామాంజనేయస్వామి ఆలయ నిర్మాణానికి గాను గ్రామానికి చెందిన కరిమిళ్ల సావిత్రి-చంద్రయ్యల కుమారుడు గోపాలమిత్ర సూపర్‌వైజర్ రఘువీర్- ఉమారాణి దంపతులు రూ.51,116లు విరాళంగా సోమవారం అం దించారు. ఈ విరాళాన్ని ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులకు అందించారు.

## విద్యార్థుల మృతి ఘటనపై నిరసన



నిరసన ప్రదర్శన చేస్తున్న విద్యార్థి సంఘాల నాయకులు

నర్సంపేట టౌన్, ఫిబ్రవరి 5 : భువనగిరి ఎస్సీ బాలికల హాస్టల్‌లో మరణించిన విద్యార్థుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ ఏబీఎస్‌ఎఫ్, పీడీఎస్‌యూ, ఎంఎస్‌ఎఫ్ సంఘాల ఆధ్వర్యంలో పట్టణంలోని అమరవీరుల స్థూపం వద్ద సోమవారం నిరసన ప్రదర్శన చేశారు. విద్యార్థి సంఘాల నాయకులు బొట్ల నరేష్, అల్వాల నరేష్, సిద్దు మాట్లాడుతూ ఈ ఘటనపై రాష్ట్ర ప్రభుత్వం స్పందించి మృతికి గల కారణాలపై విచారణ చేపట్టాలన్నారు. హాస్టల్ వార్డెన్, ఇతర సిబ్బందిని వెంటనే సస్పెండ్ చేయాలని, విద్యార్థుల కుటుంబాలను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాజు, రమేష్, ప్రశాంత్, వినయ్, రాకేష్, ప్రమోద్, రఘు తదితరులు పాల్గొన్నారు.


## బాధిత కుటుంబాలకు పరామర్శ

రాయపర్తి, ఫిబ్రవరి 5 : మండలంలోని మైలారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ గ్రామపార్టీ అధ్యక్షుడు ఐరెడ్డి ఎల్లారెడ్డి తల్లి అనంతమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా, ఆయన కుటుంబాన్ని పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్‌చార్జ్ ఝాన్సీరెడ్డి సోమవారం పరామర్శించారు. అనంతరం మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో ఐత కోమురమ్మ మృతి చెందగా అనాథగా మారిన రేణుకను పరామర్శించి అండగా నిలుస్తానని హామీఇచ్చారు. పరామర్శలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోతు హమ్యానాయక్, మండల అధ్యక్షుడు రవీందర్‌రెడ్డి, గోవర్ధన్‌రెడ్డి పాల్గొన్నారు. అనాథగా మారిన రేణుకు పీఏసీఎస్ చైర్మన్ కుందూరు రామచంద్రారెడ్డి రూ.5వేల ఆర్థికసాయం సంఘం తరఫున అందించారు.

• చెన్నారావుపేట : మండల కేంద్రంలోని నెంబర్‌వన్ కాలనీకి చెందిన సాదు చిరంజీవి ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా, బాధిత కుటుంబాన్ని జిల్లా జడ్పీటీసీల ఫ్లోర్ లీడర్ పెద్ది స్వప్న సోమవారం పరామర్శించారు. చిరంజీవి చిత్రపటానికి నివాళులర్పించారు. పరామర్శలో మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు సాదు నర్సింగరావు. జడ్పీటీసీ పత్తి నాయక్, జిల్లా కో ఆప్షన్ సభ్యుడు ఎండీ రఫీ, మండల మాజీ అధ్యక్షుడు బాల్నె వెంకన్నగౌడ్, మాజీ జడ్పీటీసీ రాంరెడ్డి, నర్మేట్ట సాంబయ్య తదితరులు ఉన్నారు.


• నల్లబెల్లి : మండలంలోని రుద్రగూడెంనకు చెందిన మురాల అనిత అనారోగ్యంతో ఆదివారం రాత్రి మృతి చెందింది. విషయం తెలుసుకున్న నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి సోమవారం రుద్రగూడెం గ్రామానికి చేరుకొని మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించి, కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. ఆయన వెంట నాయకులు బానోతు సారంగపాణి, కక్కెర్ల శ్రీనివాస్, గందె శ్రీనివాస్‌గుప్తా, ఇంగ్లీ శివాజీ, నూటెంకి సూరయ్య, రాజిరెడ్డి, పాకాల దామోదర్‌రెడ్డి, అంబరకొండ రాజు ఉన్నారు.

## టీఎస్ యూటీఎఫ్ మండల కమిటీ ప్రకటన



లింగమూర్తి, లలిత్‌కుమార్

వర్ధన్నపేట, ఫిబ్రవరి 5 : టీఎస్ యూటీఎఫ్ మండల కమిటీని సోమవారం జిల్లా కార్యదర్శి గుగులోతు విజయ్ ప్రకటించారు. అధ్యక్షుడిగా తాజేటి లింగ మూర్తి, ప్రధాన కార్యదర్శిగా పారునంది లలిత్ కుమార్, ఉపాధ్యక్షులుగా టి.శేఖర్, ఎం.శుభప్రియ, కార్యదర్శులుగా జి.మదన్ లాల్, కనుకయ్య, జిల్లా డెలిగేట్స్ ఆర్. అనిల్‌కుమార్, జి.సోమన్న ఎన్నికయ్యారు. అనంతరం నూతన కమిటీతో ప్రమాణ స్వీకారం చేయించారు.




**WANTED**

★ హన్మకొండ, హంటర్ రోడ్‌లో గల ఇంటియందు రెండున్నర సంవత్సరాల బాబుని చూసుకోవడానికి 20-30 సం॥ వయస్సు గల స్త్రీ కావలెను. Quali : 10th ఆపైన. సెల్ : 8790568472, 9949458605

AJW-177879

**WANTED TEACHERS**

★ Wanted Teachers to Teach Nursery to X Class, All Subjects, Office Staff, Aayas, Driver & Attenders. Cont : Thushara High School, Circuit House Raod, HNK. Cell : 9393072377

AJW-177876

**సెక్యూరిటీ గార్డ్స్ & సూపర్‌వైజర్స్ కావలెను**

★ హన్మకొండ, వరంగల్ లోకల్‌లో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ (స్త్రీ/పు॥) మరియు సూపర్‌వైజర్స్ కావలెను. జీతం : 12,000/- - 16,000/- సంప్ర॥ 9000463426

AJW-177949

**WANTED HOSPITAL STAFF**

★ GNM నర్సులు, LAB Technicians అనుభవం గల వారు మరియు ఆయమ్మలు కావలెను. సంప్ర॥ గార్డియన్ హాస్పిటల్, ములుగు "X" రోడ్, వరంగల్. 12 to 12 pm.

AJW-0343

**FUNCTION HALL FOR SALE**

★ కాజీపేట, విష్ణుపురిలో గల 490 చ॥గ॥లలో నిర్మించబడిన మంచి రన్నింగ్ కండీషన్‌లో ఉన్న మిని ఫంక్షన్ హాల్ అవసర నిమిత్తం అతి తక్కువ ధరలో అమ్మబడును. సంప్ర॥ 8106016221

AJW-177881

**PLOT FOR SALE**

★ చింతగట్టులో న్యూ కూడా ప్లాట్స్ అమ్మబడును, తక్షణమే ఇల్లు కట్టుకునే స్థలం 100% CC రోడ్డు, వాటర్, కరెంట్, డ్రైనేజి నిర్మాణం జరిగింది. సంప్ర॥ టి. రవి - 9533398666

AJW-177943

**PLOTS FOR SALE**

★ ఫెస్టివల్ ఆఫర్ - ధర్మసాగర్ రింగ్ రోడ్డు సమీపంలో KUDA ప్లాట్లు (1st 10 ప్లాట్ లకు 10 Grs. Gold Free), జనగాం, రాఘవపూర్‌లో DTCP ప్లాట్లు అతి తక్కువ ధరకే అమ్మబడును. సంప్ర॥ 9573735007

AJW-13069

**BUSINESS OFFER**

★ Sri Avani Eco-life Pvt. Ltd. తక్కువ పెట్టుబడితో వ్యాపారాన్ని ప్రారంభించండి. ప్లాస్టిక్ కవర్లకు బదులుగా బయో డిగ్రేడబుల్ కవర్లను మార్కెటింగ్ చేయుటకు మండలాల వారిగా డీలర్లు కావలెను. Ph : 9493786468 / 6301041696.

AJH-13362

**ప్రకటనల కొరకు సంప్రదించండి**

హన్మకొండ
9985400013
8978510273
8341725534
వరంగల్
9985406505
9985406150
జనగామ
9866431354
మహబూబాబాద్
9849814336
భూపాలపల్లి
9985401232
తొర్రూర్
9985408003
పరకాల
9985411677
నర్సంపేట
9985418040

**పాఠకులకు ముఖ్య గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.

మేనేజర్ - ఏడివిటి